PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 63, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 23 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## తిరుమల పదవుల్లో అనర్థాలు..
## శ్రీవాణి టికెట్ 15000



- కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలలో అనేక అపచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి.
- బీఆర్ నాయుడు చైర్మన్ అయ్యాక అపచారాలు పరాకాష్టకు చేరుకున్నాయి.
- 300 రూపాయల టికెట్‌ను మూడు వేలకు అమ్ముకుంటున్నారని అన్నారు.

కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలలో అనేక అపచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. బీఆర్ నాయుడు చైర్మన్ అయ్యాక అపచారాలు పరాకాష్టకు చేరుకున్నాయి. 300 రూపాయల టికెట్‌ను మూడు వేలకు అమ్ముకుం టున్నారని అన్నారు. విజిలెన్స్ అధికారులే ఈ పాపానికి ఒడిగడుతున్నారు అంటూ మిగతా 2లో

## రాయల రత్నాలు..
## కొండపల్లి బొమ్మలు




- కొండపల్లి బొమ్మలు శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి రత్నాలని, ఆనాడు రాయల వారు రత్నాలను రోడ్ల మీద పోసి అమ్మితే నేడు కొండపల్లి బొమ్మలు రోడ్ల మీద పెట్టి అమ్మేటటువంటి చారిత్రక ప్రాంతం కొండపల్లి అని రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.
- ప్రతి ఏటా ఏప్రిల్ 18 నుంచి 20 వరకు కొండపల్లి బొమ్మల పండుగ జరుగుతుందని తెలిపారు.

కొండపల్లి బొమ్మలు శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి రత్నాలని, ఆనాడు రాయల వారు రత్నాలను రోడ్ల మీద పోసి అమ్మితే నేడు కొండపల్లి బొమ్మలు మిగతా 2లో

# మహిళలను ఓడించింది
# కాంగ్రెస్, డీఎంకేనే

- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు
- మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్, డీఎంకే మహిళలనే ఓడించాయన్న చంద్రబాబు
- నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని హామీ
- తమిళనాడులో అభివృద్ధి కుంటుపడి, శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపణ
- చెన్నై-బెంగళూరు-అమరావతి హై స్పీడ్ రైలు కారిడార్‌ను కేంద్రం ఆమోదించిందని వెల్లడి
- తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, డీఎంకే కూటమిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఆ పార్టీలు కేంద్రాన్ని కాదని, మహిళలనే ఓడించాయని ఆయన ఘాటుగా విమర్శించారు.

### ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం
### తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
### రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?



తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, డీఎంకే కూటమిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఆ పార్టీలు కేంద్రాన్ని కాదని, మహిళలనే ఓడించాయని ఆయన ఘాటుగా విమర్శించారు. తాను దక్షిణాది రాష్ట్రాల పక్షాన మాట్లాడుతున్నానని స్పష్టం చేస్తూ, జాతీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ప్రధానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... “నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50% సీట్లు పెంచి, ఆ పెరిగిన సీట్లపై మిగతా 2లో

### ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్
# నిర్వీర్యం చేస్తోంది

- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనుకబాటులో ఉంది
- ఉపాధి హామీ వ్యయం, పనిచేసిన కుటుంబాల సంఖ్య తగ్గాయని ఆరోపణ
- టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు.
- దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
- గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు.

### ‘చంద్రబాబూ.. ఎంజీఎన్ఆర్ఈజీఏపై ఇంత నిర్లక్ష్యమా ?’
### గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది



టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో మిగతా 2లో

### మహిళా రిజర్వేషన్ బిల్లును
## అడ్డుకోవడం మహాపాపం



- అభివృద్ధిలో, పాలనలో మహిళల భాగస్వామ్యం మరింత పెంచాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి అడ్డుకోవడం మహాపాపమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు.
- ‘దక్షిణాది రాష్ట్రాలకు మేలు చేయడానికే ప్రధాని మోదీ.. మహిళా రిజర్వేషన్, సీట్ల పెంపు ప్రతిపాదనలు తీసుకొచ్చారు. మిగతా 2లో

## పెద్ద దస్తగిరి హత్య వెనక
## వైసీపీ పెద్దల హస్తం



- దస్తగిరి ఇంట్లో విలువైన డాక్యుమెంట్లు దొరికాయి..
- వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారు..
- వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు.

వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి మిగతా 2లో


# శాంతి చర్చలకు అమెరికా చర్యలే అడ్డంకి: ఇరాన్

- తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ విదేశాంగ మంత్రి ఆగ్రహం
- తదుపరి విడత చర్చల్లో పాల్గొనడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని వెల్లడి
- అమెరికా ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని ఇరాన్ విమర్శ
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య తొలి విడత చర్చలు




అమెరికా చేపడుతున్న రెచ్చగొట్టే చర్యలు, కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనలు ఇరు దేశాల మధ్య శాంతి చర్చల కొనసాగింపునకు పెను ఆటంకంగా మారాయని ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది.

### దక్షిణాది హక్కులను మోదీ హరిస్తున్నారని అటువంటి ఉగ్రవాదితో ఏఐడీఎంకే ఏలా పొత్తుపెట్టుకుంది



వెంటనే వివరణ ఇచ్చుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.

ప్రధాని మోదీని ఉగ్రవాదిగా పేర్కొన్నారు. దక్షిణాది హక్కులను మోదీ హరిస్తున్నారని అటువంటి ఉగ్రవాదితో ఏఐడీఎంకే ఏలా పొత్తుపెట్టుకుందని ప్రశ్నించారు.

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీని మిగతా 2లో

### మంత్రి పదవి కోసమే వైయస్ జగన్ పై
## బుచ్చయ్య చౌదరి నీచ విమర్శలు

### “కాంగ్రెస్‌తో చంద్రబాబుది ‘హాట్ లైన్’ బంధం..

- కాంగ్రెస్‌తో చంద్రబాబుది రహస్య బంధం
- రేవంత్ రెడ్డితో టీడీపీ నేతల ఫోటోలే మీ లాలూచీకి సాక్ష్యం.
- మంత్రి పదవి కోసమే వైయస్ జగన్‌పై బుచ్చయ్య అబద్ధపు విమర్శలు
- పరిటాల రవి హత్యపై బుచ్చయ్య మాటలు అత్యంత దుర్మార్గం




మహిళా బిల్లు సాక్షిగా తెలుగుదేశం పార్టీ కపట బుద్ధి, కాంగ్రెస్ పార్టీతో చంద్రబాబు నాయుడు నడుపుతున్న రహస్య లాలూచీ రాజకీయాలు దేశ ప్రజల ముందు బట్టబయలయ్యాయని మిగతా 2లో



## 99.99 శాతం మందికి భవిష్యత్తే లేదు

లోమోనోసోవ్ మాస్కో స్టేట్ యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం ఇపుడు నెట్టింట ఆందోళనకరంగా మారింది.అయితే భయపడకండి, ఆశాజనకంగా ఉండండి సమస్యల పరిష్కారంలో భాగస్వాములవ్వండి! అంటూ ఒక సవాలును యువత ముందుంచడమే ఆయన వ్యాఖ్యల్లోని అంతరార్థం. ఇంతకీ ఆ ట్విస్ట్ ఏంటి? ఆయన వ్యాఖ్యల అర్థం పరమార్థం ఏంటియూనివర్శిటీలోని మేధావులతో జాక్ మాట్లాడుతూ "ప్రపంచంలోని 99.9శాతం మందికి భవిష్యత్తు లేదు" అన్న వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా ఉలిక్కి పడ్డారు. అత్యంత తెలివైన, సమర్థులైన యువత భయానికి, నిరాశకు లొంగిపోతే, ప్రపంచాన్ని రక్షించడానికి ఎవరు ముందుకొస్తారన్న జాక్ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ''మాస్కో యూనివర్శిటీకి చెందిన మీరు కూడా సమస్యలను పరిష్కరించలేకపోతే, మీరే భయపడితే.. ఇక ప్రపంచంలోని 99.9% మందికి భవిష్యత్తు ఉండదు." అని అన్నారు. వెంటనే వారికి ముందుకు వెళ్లే మార్గాన్ని కూడా చూపించారు.తెలివైన, సమర్థులైన యువతే భయపడి చేతులు ముడుచుకు కూర్చుంటే, ఇక ప్రపంచాన్ని రక్షించే వారెవరూ ఉండరు. అందుకే సమస్యలొస్తాయని భయపడటం మానేసి, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి అని పిలుపు నిచ్చారు.సానుకూలంగా ఉండాలని, భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతూ శక్తిని వృథా చేసుకోవద్దని యువ మేధావులకు సూచించారు. భయపడుతూ ఆలోచిస్తూ కూర్చోకుండా, పని మొదలుపెట్టాలని చెప్పారు. ఆందోళన చెందితే, మకో అవకాశమేదీ ఉండదు. భయం నుండి కార్యాచరణకు మారడమే గొప్ప విజయం అని పేర్కొన్నారు.

## ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశాం

ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఆపరేషన్ ద్వారా ఇరాన్‌కు చెందిన అణు సంబంధిత కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామని ప్రకటించారు. అయితే ఈ వార్తలను కొన్ని మీడియా సంస్థలు తక్కువ చేసి చూపించాయని ధ్వజమెత్తారు. వాటిని తిరిగి నిర్మించడం చాలా కష్టమైన పని.. కానీ ఫేక్ న్యూస్ మీడియా అమెరికా వైమానిక దళ సిబ్బందికి సరైన గుర్తింపు ఇవ్వలేదని మండిపడ్డారు.గతేడాది జూన్ 12న ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసింది. అనంతరం జూన్ 22న అమెరికా వైమానిక దళం, నౌకాదళం కలిసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేశాయి. ఫోర్డో యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ ప్లాంట్, నతాంజ్ అణు కేంద్రం, ఇస్ఫహాన్ న్యూక్లియర్ టెక్నాలజీ సెంటర్‌లను లక్ష్యంగా చేసుకుని బంకర్ బస్టర్ బాంబులతో దాడులు నిర్వహించారు. ఈ దాడులు 12 రోజుల యుద్ధంలో కీలక ఘట్టంగా నిలిచాయి. జూన్ 24న కాల్పుల విరమణతో యుద్ధం ముగిసింది.తాజాగా ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడి చేశాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సహా కీలక నేతలందరినీ హతమార్చాయి. ప్రతీకారంగా ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై దాడులు చేసింది. దాదాపు 40 రోజుల యుద్ధం తర్వాత రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఈ గడువు రేపటితో ముగుస్తోంది. అయితే ఇప్పటి వరకు రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరగలేదు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.తొలి విడత చర్చలు ఇస్లామాబాద్ వేదికగా 21 గంటల పాటు జరిగాయి. కానీ చర్చలు ఫలించలేదు. అయితే రెండో దఫా చర్చలు ఈరోజు జరగాల్సి ఉండగా ఇరాన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. అయితే సోమవారం రాత్రి ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తాబా చర్చలకు వెళ్లాలని ఇరాన్ బృందానికి సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. కానీ క్లారిటీ లేదు. దీంతో చర్చలు జరుగుతాయా? లేదా ? అన్నది సందిగ్ధం నెలకొంది. లేదంటే మరోసారి పశ్చిమాసియాలో యుద్ధం మొదలయ్యేటట్టు కనిపిస్తోంది.

## శాంతి చర్చలకు అమెరికా చర్యలే అడ్డంకి: ఇరాన్

అమెరికా తన వైఖరిని మార్చుకోకపోతే చర్చల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేసింది.ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చీ ఈ మేరకు పాకిస్థాన్, రష్యా విదేశాంగ మంత్రులతో వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌కు చెందిన 'టౌస్కా' అనే కంటైనర్ నౌకను, దాని సిబ్బందిని అమెరికా అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత ప్రకటనలు, బెదిరింపులు వస్తున్నాయని ఆరోపించారు.40 రోజుల భీకర పోరు తర్వాత ఏప్రిల్ 8న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఏప్రిల్ 11, 12 తేదీల్లో ఇస్లామాబాద్‌లో తొలి విడత చర్చలు జరిగాయి. అయితే, అమెరికా తీరు కారణంగా తదుపరి విడత చర్చల్లో పాల్గొనడంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బకాయి తెలిపారు. అమెరికా ఒకవైపు దౌత్యం అంటున్నప్పటికీ, మరోవైపు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీతో పాటు పలువురు సీనియర్ కమాండర్లు, పౌరులు మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్.. ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

## తిరుమల పదవుల్లో అనర్హులు.. శ్రీవాణి టికెట్ 15000

మండిపడ్డారు.టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ..'తిరుమలను ప్రక్షాళన చేస్తాం అనేవి కూటమి నేతల మాయమాటలు మాత్రమే. తాపేదారులతో అడ్డూ అదుపు లేకుండా అపచారాలు చేస్తున్నారు. 2008లో నేను పాలకమండలి అధ్యక్షునిగా ఉన్న సమయంలో బాలమురళి కృష్ణను ఆస్థాన విద్వాంసుడిగా నియమించాం. ఆయన చేత ఆలయం ముందు సంగీత కార్యక్రమం నిర్వహించాం. ఇది శాశ్వతంగా ఉండాలని నాదనీరాజన ప్రాంగణం వెలసింది. ఆ వేదికలో సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా కార్యక్రమం జరుగుతూ వచ్చాయి. ప్రస్తుతం ఆ వేదికపై అవినీతి కంపు కొడుతోంది. దీని కోసం భాస్కర్ అనే అధికారిని నియమించారు. ఆయనకు అర్హత అసలు లేదు. సీఎం, చైర్మన్ అండదండలతో భాస్కర్ పేట్రేగి పోతున్నారు.ప్రోగ్రాం ఇచ్చేందుకే కమీషన్లు, పారితోషికంలో కమీషన్లు తీసుకుంటున్నారు. వీఐపీ, బ్రేక్, 300 రూపాయల దర్శనం టికెట్లు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. 300 టికెట్లను మూడు వేలకు అమ్మేస్తున్నారు. విజిలెన్స్ అధికారులే ఈ పాపానికి ఒడిగడుతున్నారు. శ్రీవాణి టికెట్లను 15 వేలకు అమ్మేస్తున్నారు. ఎస్వీబీసీలో అనర్హులకు పదవి ఇచ్చి నాశనం చేశారు. రూ.50 కోట్లతో ఎస్వీబీసీని స్వయం ప్రతిపత్తి సంస్థగా తీర్చి దిద్దే ప్రయత్నం వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగింది. కరోనా సమయంలో ఎస్వీబీసీ ద్వారా ప్రేరణ పొందేలా చేశాం, ధైర్యం పెంచాం. ఈ కూటమి ప్రభుత్వం కుప్ప విశ్వనాథ శర్మను ఎస్వీబీసీ నుంచి పంపేశారు. చతుర్వేద యాగాలు పూర్తిగా నిలిపివేశారు. 700 మంది వేద పారాయణదారుల నియామకం కాలేదు. కన్వీనర్ కోట్ల రూపాయలు అభ్యర్థుల వద్ద నుంచి కాజేసినా చర్యలు లేవు.నృత్య, సంగీత కళాశాలను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. అర్హత లేని వ్యక్తిని హిందూ ధర్మ ప్రచార పరిషత్‌కు నియమించారు. ఆన్‌లైన్ పెట్టిన అనంతరం 800 టికెట్లు ఎలా పూర్తి అవుతాయి. ఒక్కో టికెట్ కొట్టడానికి ఎంత సమయం పడుతుంది.

## రాయల రత్నాలు.. కొండపల్లి బొమ్మలు

రోడ్ల మీద పెట్టి అమ్మేటటువంటి చారిత్రక ప్రాంతం కొండపల్లి అని రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 18 నుంచి 20 వరకు కొండపల్లి బొమ్మల పండుగ జరుగుతుందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కొండపల్లి బొమ్మలకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు పర్యాటకశాఖ, ఎన్టీఆర్ జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ జిల్లా అధికార యంత్రాంగం, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో మూడు రోజుల పాటు నిర్వహించిన కొండపల్లి బొమ్మల పండుగ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి మూడు రోజుల్లో సుమారు 30 వేలకు పైగా కొండపల్లి బొమ్మల పండుగకు హాజరయ్యారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. కొండపల్లి పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వాలని మంత్రి దుర్గేశ్‌ను కోరారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం మహాపాపం

అభివృద్ధిలో, పాలనలో మహిళల భాగస్వామ్యం మరింత పెంచాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి అడ్డుకోవడం మహాపాపమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దక్షిణాది రాష్ట్రాలకు మేలు చేయడానికే ప్రధాని మోదీ.. మహిళా రిజర్వేషన్, సీట్ల పెంపు ప్రతిపాదనలు తీసుకొచ్చారు. ప్రతిపక్షాలు బిల్లును అడ్డుకున్నాయి. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మహిళ అయి కూడా మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడ్డం దారుణం. ఆమె.. మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలి' అని అన్నారు.

## పెద్ద దస్తగిరి హత్య వెనక వైసీపీ పెద్దల హస్తం

కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. ఈరోజు (మంగళవారం) అమరావతి వేదికగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు.ఆస్తులు, అధికారం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి, పెద్ద దస్తగిరి హత్య వరకు జగన్ పార్టీ ఒకే తరహా నాటకమాడుతోందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు ప్రధాన కారకులైన వారు.. ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. జగన్ అండ్ కో చేసిన పాపాలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు.

# మహిళలను ఓడించింది కాంగ్రెస్, డీఎంకేనే

మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలనేది మా ఫార్ములా. దీనివల్ల మహిళలకు న్యాయం జరుగుతుంది, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లదు. ఇంతకంటే మంచి ఫార్ములా ఉంటుందా? ఈ బిల్లును అడ్డుకున్న రాహుల్ గాంధీ, స్టాలిన్‌లు ఏం సాధించారు?" అని ప్రశ్నించారు.తమిళనాడుతో ఏపీకి ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. దివంగత ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నైకి తాగునీరు అందించారని, తమిళ ప్రజలు కష్టపడి పనిచేసే మనస్తత్వం కలవారని ప్రశంసించారు. అయితే, ప్రస్తుత డీఎంకే పాలనలో తమిళనాడులో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆరోపించారు. "చెన్నై లాంటి నగరం నుంచి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి కట్టుబడి ఉందని చంద్రబాబు తెలిపారు. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు భారీగా నిధులు కేటాయించారని, త్వరలో చెన్నై, బెంగళూరు, అమరావతి నగరాలను కలిపే హై స్పీడ్ రైలు కారిడార్‌ను కేంద్రం ఆమోదించిందని వెల్లడించారు. దేశానికి ఒక సంస్కరణవాది ప్రధానిగా ఉన్నారని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీని కేంద్రం ప్రోత్సహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న విడదీయలేని అనుబంధాన్ని గుర్తు చేశారు. ఎన్టీఆర్ హయాం నుంచి రెండు రాష్ట్రాల మధ్య ఎంతో సాన్నిహిత్యం ఉందని, తమిళ గడ్డపై జన్మించిన రామానుజన్, అబ్దుల్ కలాం, ఎం.ఎస్. స్వామినాథన్ వంటి మహనీయులు దేశానికే గర్వకారణమని కొనియాడారు. తమిళనాడు అభివృద్ధి ఆగిపోయిందని, గత వైభవాన్ని తిరిగి తీసుకురావాలంటే మార్పు అవసరమని, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

డీలిమిటేషన్‌పై స్పష్టత..

నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందన్న విపక్షాల ఆరోపణలను చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచినప్పుడు సీట్లు ఎలా తగ్గుతాయని ఆయన ప్రశ్నించారు. తమిళనాడులో స్థానాలు 39 నుండి 59కి, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38కి పెరుగుతాయని, ఈ విషయంలో కాంగ్రెస్, డీఎంకేలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న వారు మహిళా సాధికారత గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, డీలిమిటేషన్ విషయంలో సీట్లు తగ్గవనడానికి తానే ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు."సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

తమిళనాడుకు గత వైభవమేదీ?

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

ఇప్పుడు ఏపీని చూడండి

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

భాషా రాజకీయాలు వద్దు

ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు సృష్టించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. "మాతృభాషను గౌరవించాలి, కానీ ఇతర భాషలపై ద్వేషం వద్దు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. ప్రధాని మోదీ సైతం మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని చెబుతున్నారు. భాష పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు" అని అన్నారు. నదుల అనుసంధానం ద్వారా తమిళనాడు నీటి కష్టాలు తీరతాయని, అది ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతులేని అవినీతి, అసమర్థ నిర్ణయాలతో గ్రామీణ వ్యవస్థ దెబ్బ తింటోందంటూ ఆయన ట్వీట్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అంతులేని అవినీతి చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు."నిజానికి ఎంజీఎన్ఆర్ఈజీఏ అనేది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుంది. పల్లె ప్రజలకు ఆదాయం సమకూరుతుంది. అలాంటి చారిత్రాత్మక ఎంజీఎన్ఆర్ఈజీఏని అత్యుత్తమంగా అమలు చేయటంలో మిగతా రాష్ట్రాలతోపాటు ఏపీ కూడా ఒకటిగా ఉండేది. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ రెండేళ్లలో పూర్తిగా వెనుకపడి పోయింది.ఉపాధి పొందిన కుటుంబాలు, వారి ఖర్చులు, వ్యయం వంటి వివరాలను చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది. ఈ రెండేళ్లలో జీఎస్టీ, అమ్మకపు పన్ను వృద్ధి తక్కువగా ఉండటానికి కూడా ఇదొక కారణంగా ఉంది. గ్రామీణుల్లో కొనుగోలు శక్తి బాగా తగ్గింది. టీడీపీ కూటమి ప్రభుత్వం అంతులేని ధనదాహం, అవినీతి వలనే ఈ పరిస్థితి తలెత్తింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించే ఓపిక కూడా ఈ ప్రభుత్వానికి లేకుండా పోయింది" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు.సభలతో ప్రజలకు ఒక విషయం స్పష్టమైంది. తెలంగాణ కోసం తపించే కేసీఆర్ ఎవరో, చిల్లర మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి ఎవరో అందరికీ తెలిసిపోయింది అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో ఇచ్చిన లీకులను హరీష్ రావు కొట్టిపారేశారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యం లేదు. ఫిరాయింపుల కేసుపై న్యాయ నిపుణులతో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చాను. అందరి కళ్లముందే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎక్కాను తప్ప దొంగచాటుగా వెళ్లలేదు అని స్పష్టం చేశారు. రేపు సుప్రీంకోర్టులో 'ఓటుకు నోటు' కేసు విచారణ ఉందని, అందులో బీఆర్ఎస్ ఇంప్లీడ్ అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.రేవంత్ రెడ్డిపై ఎదురుదాడి చేస్తూ.. "రహస్య భేటీలు చేయడం నాకు అలవాటు లేదు. రాత్రి రాహుల్ గాంధీని కలిసి, ఉదయం కేంద్ర మంత్రులను, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలను కలవడం రేవంత్ రెడ్డికే వెన్నతో పెట్టిన విద్య" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. పనిలేని వారే తన పర్యటనలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికి కాంగ్రెస్ సభ పెట్టుకుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుంది కాంగ్రెస్ తీరు అంటూ విమర్శించారు. కేసీఆర్ స్థాయి.. రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్ హుందాగా మాట్లాడితే డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు. 'నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై ఎలా ముందుకు వెళదాం? ఎమ్మెల్యేల ఫిరాయింపుపై ఏం చేద్దాం? అనే అంశాలపై సుప్రీంకోర్టు న్యాయ నిపుణులతో మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సుదీర్ఘంగా చర్చించింది.

# సింగపూర్‌లో ఏపీ మంత్రుల బృందం పర్యటన

ఉదయం సింగపూర్ చేరుకున్న అనంతరం యంత్రలో నిర్వహించిన అధికారిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగపూర్ విదేశాంగ, వాణిజ్య శాఖల మంత్రి స్థాయి ప్రతినిధి మిస్ గాన్ సియో హువాంగ్ పాల్గొని పెట్టుబడులు, మౌలిక వసతుల కల్పనపై మంత్రుల బృందంతో పరస్పర చర్చలు జరిపారు. తదుపరి ఆర్ టాంపిన్స్ హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఫ్రాన్సిస్ చుంగ్ ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. అనంతరం సింగపూర్ మాజీ ఉప కార్యదర్శి అంగ్ హాక్ సేంగ్ సింగపూర్ సామాజిక నిర్మాణం, సోషల్ కంపాక్ట్, ప్రజల భాగస్వామ్యం, పౌరులతో కలిసి సేవల అందజేత వంటి అంశాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. తరువాత సింగపూర్ లో అతిపెద్ద లైఫ్ స్టైల్ సెంటర్ గా ఉన్న అవర్ టాంపైన్స్ హబ్ సందర్శించి అక్కడ క్రీడలు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, మాల్స్, ఫెస్టివ్ ఆర్ట్స్ థియేటర్ ను మంత్రులు సందర్శించారు. ఈ సందర్భంగా అవర్ టాంపిన్స్ హబ్ అసోసియేషన్ ప్రతినిధులు సింగపూర్ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, ప్రజా సేవల అమలు విధానంపై మంత్రులకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం ఏ విధంగా, పాదర్శకంగా జరుగుతుందో సింగపూర్ ప్రతినిధులను అడిగి ఏపీ మంత్రులు తెలుసుకున్నారు. సాయంత్రం 'మీట్-ది-పీపుల్ సెషన్'లో పాల్గొని ప్రజలతో ప్రజాప్రతినిధులు ఎలా నేరుగా మమేకమవుతూ.. సమస్యలను పరిష్కరిస్తారో ప్రత్యక్షంగా గమనించారు. ఈ కార్యక్రమంలో మిస్ గాన్ సియో హువాంగ్ పాల్గొని ప్రజలతో పరస్పర చర్యలను నిర్వహించారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలు, పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలు వంటి అంశాలను అవగాహన చేసుకుని, వాటిని మన రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రుల బృందం తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడే అనుభవాలు లభిస్తున్నాయని బృందం పేర్కొంది. మంత్రుల బృందంలో పి. నారాయణ, వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, బి.సి జనార్దన్ రెడ్డి, ప్లానింగ్ సెక్రటరీ అనంత్ శంకర్, ఘ్రూణూరా జుణ ఆలపర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇండియన్ హై కమిషనర్‌తో ఏపీ మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది.రాహుల్ సోమవారం తూత్తుకుడిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. ప్రధాని మోదీ తాను ఫోన్ చేస్తే సర్..అంటూ సంబోధిస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా ప్రకటించారని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్‌ను తాను సర్ అని సంబోధిస్తాను కాబట్టి, తమిళనాడు సీఎం కూడా తనను సర్ అంటూ గౌరవించాలని మోదీ అనుకుంటున్నారని రాహుల్ పేర్కొన్నారు.

# మంత్రి పదవి కోసమే వైయస్ జగన్ పై బుచ్చయ్య చౌదరి నీచ విమర్శలు

మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. సోమవారం రాజమండ్రిలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు కాంగ్రెస్‌ను విమర్శిస్తూనే, మరోవైపు ఆ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టీడీపీ నేతలు చెట్టాపట్టాలేసుకుని తిరగడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని మనండిపడ్డారు.టీడీపీ సీనియర్ నేత బుచ్చయ్య చౌదరిపై నిప్పులు చెరుగుతూ.. 80 ఏళ్ల వయసులో కేవలం మంత్రి పదవి దక్కించుకోవాలనే ఆశతో వైయస్. జగన్ పై పచ్చి అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. పరిటాల రవి, వివేకానందరెడ్డి హత్య కేసులపై బుచ్చయ్య చేస్తున్న వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి, రాజకీయ దిగజారుడుతనానికి అద్దం పడుతున్నాయని ఎద్దేవా చేశారు. రాజమండ్రి అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరిన భరత్.. ఇసుక, లిక్కర్ మాఫియాలకు అడ్డాగా మారిన రాజమండ్రిలో కూటమి నేతల దోపిడీని అడ్డుకోలేని వారు, జగన్ గారిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

టీడీపీ - కాంగ్రెస్ రహస్య బంధం

మహిళా బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ కపట బుద్ధి దేశవ్యాప్తంగా బయటపడింది. పార్లమెంటులో కాంగ్రెస్ మహిళా బిల్లును వ్యతిరేకిస్తే, అదే రోజు టీడీపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డితో ఫోటోలు దిగడం వారి లాలూచీకి నిదర్శనం. ఒకవైపు కాంగ్రెస్‌ను విమర్శిస్తూనే, మరోవైపు ఆ పార్టీతో 'హాట్ లైన్' సంబంధాలు నడుపుతూ ప్రజల చెవిలో పూవ్వులు పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు.

బుచ్చయ్య చౌదరి అసత్యాల పర్వం..

దఫాలుగా ఎమ్మెల్యేగా ఉన్న బుచ్చయ్య చౌదరి, 80 ఏళ్ల వయసులో కేవలం మంత్రి పదవి కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. పరిటాల రవి హత్యలో వైయస్. జగన్ కి సంబంధం ఉందనడం అత్యంత దుర్మార్గం. నాడు పరిటాల రవి హత్య వెనుక జేసీ సోదరులు ఉన్నారని చెప్పిన చంద్రబాబు, వారికే టిక్కెట్లు ఇచ్చి ఎందుకు గెలిపించారో బుచ్చయ్య చౌదరి సమాధానం చెప్పాలి. వేకానందరెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టు క్లియరెన్స్ ఇచ్చినా ఇంకా అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటువైయస్ రాజారెడ్డి గారి మరణానికి కారణమైన వారిని కూడా వైయస్సార్ క్షమించి ప్రజాసేవకే అంకితమయ్యారు. వైయస్. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రామోజీరావు, ఏబీయన్ రాధాకృష్ణ వంటి వారిని వ్యక్తిగతంగా ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు, వైయస్ కుటుంబానికి కక్షసాధింపు రాజకీయాలు తెలియవు. మరోవైపు వైయస్. జగన్ ని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు విష ప్రచారం చేశారు. లడ్డూలో జంతుకొవ్వు లేదని సిట్ విచారణలో తేలిన తర్వాత కూడా టీడీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.

## దక్షిణాది హక్కులను మోదీ హరిస్తున్నారని అటువంటి ఉగ్రవాదితో ఏఐడీఎంకే ఏలా పొత్తుపెట్టుకుంది

ఉగ్రవాదిగా పేర్కొన్నారు. దక్షిణాది హక్కులను మోదీ హరిస్తున్నారని అటువంటి ఉగ్రవాదితో ఏఐడీఎంకే ఏలా పొత్తుపెట్టుకుందని ప్రశ్నించారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే మాటలు ఇప్పుడు తీవ్రదుమారం రేపుతున్నాయి.తమిళనాడులో ఈ నెల 23 న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార డీఎంకే, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు సాగుతుండగా మరోవైపు ఏఐడీఎంకే, బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. సినీస్టార్ విజయ్ టీవీకే పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది. ఈ నేపథ్యంలో ఖర్గే ఈ పొత్తుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తాజాగా చెన్నైలో జరిగిన ఒక విలేకరుల సమావేశంలో ఆయన ప్రధాని మోదీని 'ఉగ్రవాది'తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.సమానత్వ సిద్ధాంతాలను నమ్మని ప్రధాని, దక్షిణాది రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అసలు అలాంటి వారితో అన్నాడీఎంకే పొత్తు ఎలా పెట్టుకుందని ప్రశ్నించారు. అన్నాడీఎంకే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని, పెరియార్, అంబేద్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ పనిచేస్తోందని విమర్శించారు.అయితే, తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఖర్గే వెంటనే నష్ట నివారణ చర్యలకు దిగారు. తాను మోదీని 'ఉగ్రవాది' అనలేదని, ఆయన ప్రజలను 'భయభ్రాంతులకు గురిచేస్తున్నారని' (టెర్రరైజింగ్) మాత్రమే అన్నానని వివరణ ఇచ్చారు. 'ప్రధాని మోదీ ఎప్పుడూ బెదిరింపులకు పాల్పడుతుంటారు. ఐటీ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలన్నీ ఆయన చేతిలోనే ఉన్నాయి. ఆయన ప్రజలను భయపెడుతున్నారు అని చెప్పానే తప్ప, ఉగ్రవాది అని నేను ఎప్పుడూ అనలేదు' అని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై టీడీపీ మిత్రపక్షాల నేతలు చేస్తున్న వరుస ప్రకటనలపై అభ్యంతరం చేసిన పొన్నం.. తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తీస్తున్న ఆ వ్యాఖ్యల్ని సహించబోమన్నారు. "ఆంధ్రా- తెలంగాణ విభజనను భారత్ - పాకిస్థాన్ విభజనతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఏర్పాటుపై విషం చిమ్మేలా ఉన్నాయి. ఆ వ్యాఖ్యల్ని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా స్పీకర్‌కు లేఖ రాయండి" పొన్నం చంద్రబాబును డిమాండ్ చేశారు. "రాష్ట్ర విభజనసై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, త్యాగాలు గొప్పవి. రాజ్యాంగబద్ధంగానే రాష్ట్ర విభజన జరిగింది. తెలంగాణ ఏపీ ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉన్నారు. కానీ, బీజేపీ, జనసేన నేతల వ్యాఖ్యలు వైషమ్యాలకు దారి తీస్తున్నాయి. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందన్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి. అలాగే.. ప్రధాని మోదీ గతంలో చేసిన 'తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు' అనే వ్యాఖ్యలు అనుచితం. తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదు. అలాంటి మాటలు మానుకోవాలి. మీ మిత్రపక్షాల పార్టీల నేతల్ని నియంత్రించండి. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలి. వివాదాస్పద వ్యాఖ్యలకు ముగింపు పలకాలి. తెలంగాణ వారంతా ఐక్యంగా ముందుకు సాగాలి" అని పొన్నం ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు.

# తాలిబొట్లు తెంపి ఏం సాధిస్తావ్

జగన్ కు మంత్రి సవిత సూటి ప్రశ్న

-పెద్ద దస్తగిరి హత్య ముమ్మాటికీ తాడేపల్లి స్క్రిప్టే...

ఆయన కుటుంబానికి డెడ్ బాడీ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిన వైసీపీ బ్యాచ్

జగన్ అకృత్యాలకు, అరాచకాలకు బలయ్యేది ఎస్సీ, ఎస్టీ, బీసీలే

-దస్తగిరి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించ లేదు

వైసీపీ గుర్తు గొడ్డలిగా మారిపోయింది

-నమ్ముకున్నవారినే బలి తీసుకుంటున్న జగన్ : మంత్రి సవిత



మంగళగిరి, ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నాడు పిన్నమ్మ సౌభాగ్యాన్ని హరించారు... నేడు నమ్ముకున్న పెద్ద దస్తగిరిని చంపించి ఆయన సతీమణి రవణమ్మ జీవితాన్ని నాశనం చేశారు, మహిళల తాలిబొట్లు తెంపి, ఏం సాధిస్తారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత నిలదీశారు. అధికారం కోసం, ఆస్తుల కోసం నమ్ముకున్న వారిని బలి తీసుకోవడం వైసీపీకి, జగన్ కు అలవాటేనన్నారు. తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారమే పెద్ద దస్తగిరి హత్య జరిగిందన్నారు. శవయాత్రలు చేసే జగన్... పెద్ద దస్తగిరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. అక్రమ ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని వైసీపీ గూండాలు మట్టుబెట్టారన్నారు. ఈ కేసులో ఎంతటి వారున్నా వదలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వైసీపీ పార్టీ గుర్తు ఇప్పుడు గొడ్డలిగా మారిపోయిందన్నారు. జగన్ అకృత్యాలకు బీసీలు బలికావడం బాధాకరమన్నారు. మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. జగన్, ఆ పార్టీ నాయకుల ధన దాహానికి మరో బీసీ బలయ్యాడన్నారు. తాను చేసే అక్రమాలకు, అకృత్యాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలను జగన్ వాడుకుంటున్నారన్నారు. అవసరం తీరగానే వారిని బలి తీసుకుంటున్నారని మండిపడ్డారు. కడపలో పెద్ద దస్తగిరి హత్య ఈ కోవలోకే వస్తోందన్నారు. వైసీపీ పాలనలో కడపలో దస్తగిరిని ముందు పెట్టి వైసీపీ ముఠా భూముల కబ్జాలకు పావుగా వాడుకుందని మంత్రి సవిత మండిపడ్డారు. కడపలోని గూడూరు వద్ద ఉన్న కేసీ కెనాల్ ను మూసి వేసి, దానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా లే అవుట్ వేశారన్నారు. ఈ లే అవుట్ ను ప్లాట్లగా విభజించి, పెద్ద దస్తగిరి చేత విక్రయించారన్నారు. అదే వెంచర్ లో ఓ భారీ ప్యాలెస్ ను నిర్మించి, జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని పెద్ద దస్తగిరి నిర్ణయించాడన్నారు. ఆయనను హత్య చేసి, ఆ శవాన్నికుటుంబ సభ్యులకు వైసీపీ బ్యాచ్ రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు చేసిన భూ కబ్జాలు, దోపిడీల వల్లే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లు కిక్కిరిసిపోతున్నాయని, ప్రతి సమస్యనూ తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని మంత్రి సవిత తెలిపారు.

### తాలిబొట్లు తెంపి ఏం సాధిస్తావ్..

జగన్ అధికార దాహానికి, అక్రమాస్తుల ఆర్జనకు నమ్ముకున్న వారిని బలి తీసుకోవడం వైసీపీకి, జగన్ కు అలవాటుగా మారిందని మంత్రి సవిత విమర్శించారు. ముఖ్యమంత్రి కుర్చీ కోసం జగన్ రెడ్డి తండ్రి మరణాన్ని ఎలా వాడుకున్నారో అందరికి తెలుసన్నారు. గొడ్డలి వేటుకు బలైన బాబాయిని రాజకీయ బలి పశువుగా ఎలా చేశారో అందరూ చూశారన్నారు. డబ్బు కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరైనా బలి పెట్టే నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. నాడు పిన్నమ్మ సౌభాగ్యాన్ని హరించిన జగన్, నేడు నమ్ముకున్న దస్తగిరిని చంపించి ఆయన సతీమణి రవణమ్మ జీవితాన్ని నాశనం చేశారన్నారు. మహిళల తాలిబొట్లు తెంపి, ఏం సాధించగలవని ప్రశ్నించారు. మహిళల జీవితాలతో ఆడుకోవటం జగన్మోహన్ రెడ్డికి సరికాదని మంత్రి సవిత హితవు పలికారు.

### జగన్ కుట్రలకు బలయ్యేది ఎస్సీలు, ఎస్టీలు, బీసీలే

పెద్ద దస్తగిరిని చంపింది వైసీపీ రౌడీలని, చంపించింది వైసీపీ నాయకుడని, చంపడానికి స్క్రిప్ట్ ఇచ్చింది తాడేపల్లి ప్యాలస్ అని మంత్రి సవిత ఆరోపించారు. నమ్మిన వారినే బలి తీసుకోవటం జగన్మోహన్ రెడ్డి నైజమన్నారు. జగన్ రెడ్డి కుట్రలకు ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు బలయ్యారన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో సింగయ్యను కారుతో తొక్కించడం, బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్ ను పెట్రోల్ పోసి తగులబెట్టడం, నేడు పెద్ద దస్తగిరిని హత్య చేయడం ఇలా వైసీపీ హత్యా రాజకీయాలకు బడుగు, బలహీన వర్గాల ప్రజలు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద దస్తగిరి నివాసంలో 150కి పైగా ఆస్తి పత్రాలు బయటపడ్డాయని, వాటిలో వైసీపీ పెద్దల పేర్లతో కొన్ని పత్రాలు లభ్యమయ్యాయని తెలిపారు. వైసీపీ పార్టీ గుర్తు ఇప్పుడు గొడ్డలిగా మారిపోయిందని మంత్రి సవిత అన్నారు.

### పెద్ద దస్తగిరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు

శవరాజకీయాలు చేయడంలో ఆరితేరిపోయిన జగన్ కు పెద్ద దస్తగిరి హత్య గుర్తుకు రాకపోవడం విచిత్రమని మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సొంత పార్టీ కార్యకర్త హత్యకు గురైనా స్పందించకపోవడం గమనార్హమన్నారు. కడప జిల్లాలో పర్యటిస్తున్న జగన్ ... పెద్ద దస్తగిరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని నిలదీశారు. 'నిన్ను నమ్మితే... మా ఆయన ప్రాణాలు తీస్తావా..? ' అని పెద్ద దస్తగిరి భార్య రవణమ్మ నిలదీస్తే... జవాబు చెప్పుకోలేకే జగన్ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. వైసీపీ సిద్ధాంతమే రప్పా రప్పా నరుకుతాం.. చంపుతాం... అని అన్నారు. పాము పడగ కింద వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాజకీయాలు చేస్తున్నారని, వారంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత హెచ్చరించారు.

### నేరస్తులు ఎంతటి వారైనా పట్టుకుని తీరుతాం

డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసులో ఎమ్మెల్సీ అనంత బాబు ఏ విధంగా సాక్షులను బెదిరిస్తున్నారో రాష్ట్రమంతా చూస్తోందని మంత్రి సవిత తెలిపారు. వివేకా హత్య కేసులోనూ సాక్షులను బెదిరించి, అవసరమైతే రపరప నరుకుతాం అని హెచ్చరించిన చరిత్ర వైసీపీదన్నారు. దస్తగిరి హత్యను కూడా ఏదో ఆస్తుల తగాదాగా చిత్రీకరించి డైవర్ట్ చేయాలని చూశారు. కానీ తమ ప్రభుత్వం, పోలీసులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. నేరస్తులు ఎక్కడ దాక్కున్నా, ఎవరి వెనుక ఉన్నా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. చట్టం తన పని తాను చేస్తోందని, దస్తగిరి మరణానికి కారణమైన 11 మందిని ఇప్పటికే అరెస్ట్ చేశామని తెలిపారు. నిత్యానంద రెడ్డితో పాటు ఈ కుట్రలో భాగమైన ప్రతి ఒక్కరినీ, వారు ఎంతటి బడా నాయకులైనా సరే, కచ్చితంగా లోపలవేస్తామని హెచ్చరించారు. బీసీల రక్తం తాగే ఈ వైసీపీ రాక్షస రాజకీయాన్ని అంతం చేసే వరకు విశ్రమించేది లేదని మంత్రి హెచ్చరించారు.

## "తిరుపతిలో 26 నుండి జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర 18 వ మహాసభలను జయప్రదం చేయండి"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::తిరుపతిలో ఈ నెల 26 నుండి 29 వరకూ జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర 18 వ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి తాడేపల్లిగూడెం ఏరియా కార్యవర్గ సమావేశం బుధవారం సిపాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షతన జరిగింది. వీర్రాజు మాట్లాడుతూ ఎఐటియుసి రాష్ట్ర మగ్మహసభలను, మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అనుబంధ సంఘాలను కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ కార్మికవర్గాలు ఎదుర్కుంటున్న సమస్యలను తిరుపతిలో జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తారని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు పోరాటాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26 న తిరుపతిలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఎఐటియుసి అనుబంధ కార్మికసంఘాల సభ్యత్వాన్ని బట్టి ఎంపికైన ప్రతినిధులు మహాసభల్లో పాల్గొనాలని కోరారు. మేడే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఏరియా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా తాపీ వడ్రంగి సెంటరింగ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కోశాధికారి మాదు శ్రీనివాస్, అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, గోపిరెడ్డి నాగ చంద్రరావు, కొటుం నాగేశ్వరరావు, కుమారి, తాయారు, తాడేపల్లి వెంకటేష్, మాదాసు సత్యనారాయణ, విజయకుమార్, సత్తిశెట్టి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భవననిర్మాణ కార్మికసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక!



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 ,(అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెం రూరల్ మండలం నవాబుపాలెం గ్రామంలో ఎఐటియుసి అనుబంధ భవననిర్మాణ కార్మికసంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది.యూనియన్ గౌరవ అధ్యక్షులుగా రుద్రా శీనివాస్, గౌరవ సలహాదారులుగా బండి సర్వేశ్వరరావు, కోయి కృష్ణమూర్తి, అధ్యక్షులుగా బండి నాగేంద్ర ,ఉపాధ్యక్షులుగా మద్దుకూరి నాగేంద్ర , కార్యదర్శిగా సింగవరపు సునీల్ కుమార్ , కోశాధికారిగా యాతం నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కోసం నూతన కార్యవర్గం పట్టుదలగా కృషి చేయాలని పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ కోరారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు

## బాల్యవివాహాలు నిర్మూలించాలి కళాజాత ద్వారా అవగాహన



పులిచెర్ల, ఏప్రిల్ 21,(నేటి శుభోదయ) :బాల్యవివాహాల నిర్మూలన కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీదేవి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కల్లూరు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన పై కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం పాటలు, నాటికల ద్వారా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచింది.ప్రజల సహకారం లేకుండా బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని, అందరూ కలిసి ముందుకు రావాలని సీడీపీఓ వాణి శ్రీదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం నాగరాజా, గీత, మల్లప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగమణి, స్వర్ణ గ్రామ సంరక్షణ కార్యదర్శులు రేష్మ, జయశ్రీ, ఏ ఎన్ ఎం షబానా, ఆశ వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల లో స్విమ్మింగ్ పూల్ నిర్మిస్తాం

- స్విమ్మింగ్ విజేతల అభినందన సభలో ఎంపీ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒక అత్యాధునిక స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయిస్తామని తద్వారా జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్విమ్మర్లను తయారు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. జగ్గయ్యపేటలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కాశీపురం ప్రభాకర్ రెడ్డి, వి మధుసూదన్ రెడ్డిల అభినందన సభకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.నంద్యాల శ్రీ రామకృష్ణా పి జి కళాశాలలో డా. జి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు ఎంపీ శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నేను చిన్నప్పటి నుంచి స్విమ్మర్ నే. జాతీయ స్థాయి పోటీల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహించాను, స్విమ్మింగ్ చేయడం వల్లనే నేను ఆరోగ్యంగా ఉన్నాను. మీ పిల్లలకు ఈత నేర్పించడం మీరిచ్చే గొప్ప బహుమతి.స్విమ్మింగ్ లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు సాధించ వచ్చు.ఆరు పదుల వయసులో ప్రభాకర్ రెడ్డి ఇంత ప్రతిభ చూపడం అద్భుతం, స్విమ్మింగ్ విజేతలను సన్మానించడం నాకు దక్కిన గౌరవం అన్నారు.నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒక ప్రొఫెషనల్ స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయిస్తాం..నంద్యాల నుంచి స్విమ్మింగ్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేద్దాం. మా నాయకుడు చంద్రబాబు నాయుడు క్రీడలకు అపారమైన ప్రోత్సాహం ఇస్తున్నారు. శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ మీద మక్కువతో తన ఇంట్లోనే ఒక స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామన్నారు. రోజూ స్విమ్మింగ్ చేస్తే మీ ఆరోగ్యం మీ గుప్పిట్లో ఉన్నట్లే అన్నారు. కాశీపురం ప్రభాకర్ రెడ్డి ఒక ప్రతిభా వంతమైన రచయిత గా తెలుసు అనీ, అయితే ఈత లో ఇంత గొప్ప ప్రవీణుడని తెలియదన్నారు.ఈ కార్యక్రమంలో మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి, డా రాకేష్ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

## రైల్వే ప్రయాణికుల కోసం దాహార్తిని తీర్చేందుకు పూర్తి చల్లటి తాగు నీటి క్యాన్ ల చలివేంద్రం ఏర్పాటు

- డాక్టర్ ఎస్ . జయ నందన్ రెడ్డి ,

బాసినేని వెంగమేష్ చౌదరి లను అభినందించిన రైల్వే అధికారులు

పుట్టపర్తి, నేటి శుభోదయ ::: శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఉమ్మడి అనంతపురం జిల్లా విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డాక్టర్ ఎస్. జయ నందన్ రెడ్డి, మానవ హక్కుల జాతీయ కన్వీనర్ బాసినేని వెంగమేష్ చౌదరిల ఆధ్వర్యంలో చల్లని తాగునీటి క్యాన్ లతో ప్రత్యేక చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిగుబ్బ అర్బన్ సీఐ శివరాముడు, రైల్వే స్టేషన్ మాస్టర్ నాగభూషణ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శివరాముడు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందన దగ్గ విషయమని అన్నారు. ఈ ఎండాకాలంలో రైల్వే స్టేషన్ కి వచ్చే ప్రయాణికులతో పాటు వృద్ధులు చిన్నారులుకు ప్రయాణికులు, సాధారణ ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా మంచి మంచి విషయమని వారిని అభినందించడం జరిగింది.ఈ చలివేంద్రం ద్వారా రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు, కూలీలు, వృద్ధులు, చిన్నారులు సహా అందరికీ శుభ్రమైన, చల్లని తాగునీరు అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకుని ఉపశమనం పొందుతున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. జయ నందన్ రెడ్డి, మానవ హక్కుల జాతీయ కన్వీనర్ బాసినేని వెంగమెష్ చౌదరి మాట్లాడుతూ "ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. వేసవి కాలంలో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చిన్న సహాయం అయినా చేయాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టాం" అనివారు తెలిపారు.

ఇక, స్థానికులు మరియు ప్రయాణికులు ఈ చలివేంద్రం ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని కోరుకున్నారు. డాక్టర్ జయ నందన్ రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి, ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ నాగభూషణం,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూపుల రామచంద్రారెడ్డికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన నివాళి



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల మండలం భీమవరం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు సూపుల రామచంద్రారెడ్డి బుధవారం మృతి చెందారు. రామచంద్రారెడ్డి మరణం సమాచారం తెలియగానే నంద్యాల ఎంపీ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి భీమవరం గ్రామంకు వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతు సమస్యలు, కుందూనది పరిరక్షణకు, రాయలసీమ ఉద్యమంలో మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి వెంట నడిచిన పోరాడారని, రామచంద్రారెడ్డి మరణం తీరనిలోటు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపి సానుభూతి ప్రకటించారు.

## పుస్తక ఆవిష్కరణ మానవ జ్ఞాన ప్రయాణంలో చోటు చేసుకున్న ఒక విస్ఫోటనం

-డాక్టర్ పామర్తి లీలావతి -నేడు పుస్తక దినోత్సవం



విజయవాడ, ఏప్రిల్ 23( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పుస్తక ఆవిష్కరణ మానవ జ్ఞాన ప్రయాణం లో చోటు చేసుకున్న ఒక విస్ఫోటనం. అచ్చు యంత్రం చోదకశక్తి లా పని చేసింది. మానవ సమాజం లో అప్పటివరకు చాలా కొద్ది మందికి మాత్రమే అందుబాటులో ఉన్న విజ్ఞానం క్రమంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కాగితం పైన అక్షరాలు అచ్చు వేసి పుస్తకం గా రూపుదిద్దుకున్న సంఘటన, క్రమంగా వేగం పుంజుకుని వలస పాలన వలన ప్రపంచమంతా విస్తరించింది. యునెస్కో 1995 న ఏప్రిల్ 23 ను ప్రపంచ పుస్తక దినోత్సవం గా ప్రకటించింది. ప్రముఖ ఆంగ్ల రచయిత షేక్స్ ఫియర్, స్పానిష్ రచయిత సర్వతేష్ ల మరణ తేదీ లు, వారు రచయిత లుగా చేసిన సేవలు, నింపిన స్ఫూర్తి ని గుర్తు చేసుకునేందుకు ఈరోజు ను ఎంపిక చేయడం జరిగింది. పుస్తకం రూపుదిద్దుకున్న నాటి నుండి నేటి డిజిటల్ పుస్తకం వరకూ సాగిన ప్రయాణం ఒక అద్భుత మైన యాత్ర. కొండ గుహలలో అనాది మానవుడు చిత్రించిన వేట దృశ్యాల నుండి నేటి ఆధునిక మానవుడు సృష్టించిన డిజిటల్ పుస్తకాల వరకు భాష పుట్టుక, పరిణామం వివరించడానికి అనేక పుస్తకాలు అవసరం అవుతాయి. నేడు నడుస్తున్న ఎలాక్ట్రనిక్ యుగం లో యువత పుస్తకం పఠనం పట్ల ఆసక్తి ని కోల్పోవడం చూస్తున్నాం. అయితే పుస్తకానికి ఆదరణ తగ్గలేదు. పుస్తకాన్ని ఆప్యాయంగా చేతిలోకి తీసుకొని, ఇష్టమైన పేజీలు మరల మరల చదువుతూ, ముఖ్యమైన పదాలు అండర్ లైన్ చేసుకుంటూ చదివే పాఠకులకు నేటికీ కొదవలేదు. అయితే పుస్తకాన్ని మరింతగా అన్నివర్గాల వారికి చేరవేయాలి. ఒకప్పుడు తెలుగు నాట ఒక ఉద్యమమే నడిచింది. ఫలితంగా సంచార గ్రంథాలయాలు నిర్వహించి ముంగిటకు వచ్చి పుస్తకాలు ఇచ్చి చదివాక తీసుకువెళ్ళేవారు. ఇదిష్ట తెచ్చిన మార్పు ఫలితం గా అనేక మంది రచయిత్రులు, రచయిత లు ఉదయించి ఎన్నో ప్రక్రియలలో రచనలు వెలువరించారు. నేడు కూడా అటువంటి ప్రక్రియలు ఆధునిక పద్ధతులలో చేపట్టాలి. వర్క్ షాప్ లు, రచయిత ల చేత ప్రసంగాలు, స్కూల్స్, కాలేజీ లలో పుస్తక ప్రదర్శన లు, మంచి పుస్తకాల గురించి పిల్లల చేత మాట్లాడించడం వంటి కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఆసక్తిని పెంపొందించాలి. పుస్తకం నిశ్శబ్ద గురువు ', చదవడం ద్వారా అనేక అంశాల పట్ల అవగాహన, భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందుతుంది. ప్రస్తుతం మానసిక ఒత్తిడి పిల్లల లో ఒక సమస్య గా మారింది. పుస్తక పఠనం ద్వారా దీనిని సమర్థవంతంగా అధికమించవచ్చు. మానవ అభివృద్ధి సూచీలో అగ్రస్థానంలో ఉన్న దేశాలైన ఐర్లాండ్, నార్వే, స్వీడన్, డెన్మార్క్, ఫిన్ లాండ్ వంటి దేశాలలో క్లాస్ పుస్తకాలకు పిల్లలు పరిమితం కాకుండా చరిత్ర, సంస్కృతి, సామాజిక, సాంఘిక శాస్త్రాల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిపించే విధంగా సిలబస్ ను రూపొందించి మంచి సృజనాత్మకత, అవగాహన కలిగిన పౌరులు గా తయారు చేస్తున్నారు. పుస్తక పండుగలు భవిష్యత్ లో ప్రతిచోట వేడుకగా జరిగి నేటి జెన్ జీ యువతకు పుస్తకం దగ్గరవ్వాలని ఆశిద్దాం...

## ఎట్టకేలకు గంగూరు సరిహద్దు వేల్పూరు

# - లక్ష్మీపురం రోడ్డుకు మోక్షం

-రు.65 లక్షల నిధులతో నిర్మించిన రోడ్డుని ప్రారంభించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్.



పెనమలూరు, ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) స్వాతంత్రం వచ్చినా ఇంతవరకు నిర్మించిన రోడ్లును తన హయాంలో నిర్మించడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. బుధవారం పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో గంగూరు సరిహద్దు నుంచి వేల్పూరు లక్ష్మీపురం వరకు ఎన్ఆర్జిఎస్ నిధులు 65 లక్షలతో నూతనంగా నిర్మించిన రోడ్డుని శాసనసభ్యులు బోడె ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన, ప్రభుత్వాలు మారిన ఇంతవరకు గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లను నిర్మించలేదు కూటమీ ప్రభుత్వంలో కనెక్టివిటీ రోడ్లు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడకి అతి సమీపంలో ఉన్న గంగూరు, వేల్పూరు గ్రామాలను కలిపే కనెక్టివిటీ రోడ్డు ని నిర్మించడం గర్వంగా ఉందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మాణ పనులు చేపట్టిన, పూర్తిస్థాయిలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామన్నారు. వేల్పూర్ గ్రామంలో ఎమర్జెన్సీలో అంబులెన్ లో హాస్పిటల్ కి తీసుకుని వెళ్లాలన్న సరైన సౌకర్యాలు లేవు, చిన్న వంతెన ద్వారా గ్రామం నుంచి ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన తో 10 నిమిషాల్లో పోరంకి లో ఉన్న హాస్పటల్ కి వెళ్ళవచ్చు అన్నారు. లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డుని, గ్రామస్తులు, రైతులు కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా దమ్ము చక్రాలకు బద్దీలను నిర్మించి రోడ్లపై వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెనమలూరు నియోజకవర్గంలో, అన్ని గ్రామాలను సమంతరంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్, నేరుసు రాజ్యలక్ష్మి, తుమ్మలపల్లి హరికృష్ణ, అనే ధనరామ కోటేశ్వరరావు, చిల్లి అజయ్, సంగేపు రంగారావు, జపన వెంకటేశ్వరరావు, అబ్దుల్ ప్యారీ లతీఫ్, చలసాని వెంకటేశ్వరరావు ఏ కుల విజయేంద్ర, జడ వెంకటేశ్వరరావు, పండుల రజిని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతి ఒక్కరం ప్రజలకు జవాబుదారులమే

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-అంగులూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



గుడ్లవల్లేరు ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న ప్రతి ఒక్కరం ప్రజలకు జవాబుదారులమేనని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన అన్నారు. గుడ్లవల్లేరు మండలం అంగులూరు గ్రామ సచివాలయాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడికి సమస్యలతో వచ్చిన ప్రజలతో మాట్లాడారు. సమస్యలపై వచ్చిన ప్రజలతో బాధ్యతాయుతంగా మాట్లాడడంతో పాటుగా దరఖాస్తులను వెంటనేపరిష్కరించాలన్నారు. పలువురు సిబ్బంది నిర్లక్ష్యం గురించి సమస్యలపై వచ్చిన ప్రజలు ప్రస్తావించడంతో ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, సర్టిఫికెట్లు ఏది ఆలస్యం కాకూడదనీ, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, నిర్లక్ష్య పూర్తంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మనమందరం ప్రజలకి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో అందరం జీతాలు తీసుకునేది ప్రజల సొమ్ము నుంచేనని అందరం ప్రజలకి జవాబు దారులమేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలు ప్రజల వద్దకే పాలన అందించడమేనని, అలాంటి సచివాలయ వ్యవస్థలో నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కచ్చితంగా పనిచేయాలనీ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు మీ స్థాయిలో పరిష్కారం కాకుంటే, నేరుగా నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఏ స్థాయికి వేలైనా సరే ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ తనిఖీలలో ఎమ్మెల్యే రాము వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

## "మంచి పాలనకు మద్దతు పలకండి ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 (అవినాష్ మారంపూడి- నేటి శుభోదయ) అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పరిపాలనకు ప్రజలు మద్దతు పలకాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం బంగారు గూడెం గ్రామంలో బుధవారం, మీకోసం మీ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిపరిష్కరించవలసిందిగా అధికారులను కోరారు. రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 36.90లక్షల తో నిర్మించిన సురక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో వేసి మనోవేదనకు గురి చేశారని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులను ఆందోళనకు గురి చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనేముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి రైతు సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారని అన్నారు. రాజముద్రతో పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని అన్నారు. జగన్ హయాంలో రైతులు పండించిన ధాన్యం ఎక్కడ అమ్మాలో తెలియక, ఎంత ధర వస్తుందో తెలియని దుస్థితి ఏర్పడిందని ఆ పరిస్థితి నుంచి రైతు ధాన్యం అందిన వెంటనే 24 గంటల్లోడబ్బు రైతు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల దుర్మార్గం గా వ్యవహరించిన వైసిపి వెనుక ఎందుకు ఉంటున్నారో ఆలోచించుకోవాలని అన్నారు. సబ్ ప్లాన్ నిధులను మళ్ళించి, అంబేద్కర్ విదేశీ విద్యను రద్దుచేసి దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. గతంలో ముళ్ళపూడి బాపిరాజు జడ్పీ చైర్మన్గా గూడెం మండలంలో తిరుగులేని అభివృద్ధిని చేశారని, కానీ తదుపరి ఎన్నికల్లో టిడిపికి ఎందుకు ఓట్లు వేయలేదని అన్నారు. నిజాయితీ ఉన్న నాయకులను గుర్తించాలని మంచి పాలనకు అండదండగా నిలవాలని కోరారు. అవినీతి కేసుల్లో 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన దోపిడీ దారుడు జగన్ ను గెలిపిస్తే, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, ప్రజలు మంచి చెడులను గుర్తించాలని అన్నారు. బాబ్జి పై పరోక్ష విమర్శలు :కూటమిలో కొందరు నాయకులు కుళ్లు రాజకీయాలు చేయటం దారుణ మని, ఇటువంటి వాటిని సహించబోనని అన్నారు. కూటమిలో ఎమ్మెల్యే పై ఎవరో తప్పుడు ఫిర్యాదులు చేస్తే కనీసం పత్రిక ల్లో ఖండన కూడా ఇవ్వని వ్యక్తిని గురించిఏమనుకోవాలని అన్నారు. తానేదో అక్రమాలకు పాల్పడినట్టు ఫిర్యాదులు చేయడం తగదని అన్నారు. శాసన సభ్యునికి మర్యాద ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదన్నారు. చివరికి మంత్రిని కూడా ఎమ్మెల్యే దగ్గర కూడా వెళ్లకుండా నియంత్రించాలనుకుంటే కుదరదనిఅన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఉన్నచోట జనసేన పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఎవరైనా కూటమి ప్రభుత్వానికి సహకరించాలని హితవు పలికారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ఎమ్మెల్యే రాకుండా ప్రారంభోత్సవాలు తదితర కార్యక్రమాలు చేస్తే ఉపేక్షించుబోమని అన్నారు. నేను ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఎన్నికల్లో గెలవలేదని, తన స్వశక్తితో, ప్రజల అభిమానంతో గెలిచానని అన్నారు. ఇకనుంచి అయినా టిడిపి నేత తన వైఖరి మార్చుకుని కూటమి బలోపేతం చేయాలన్నారు. కూటమిలో సఖ్యతకు తోడ్పడాలని అన్నారు. పరిపాలనలో కులానికి మతానికి తావు లేకుండా సమధర్మం పాటిస్తున్నామని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్, జీవీకే మల్లికార్జున్తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు ముళ్ళపూడి బాపిరాజు, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, మట్టా రామకృష్ణ, అడపా ప్రసాదు, బుర్ల వెంకన్న బిజెపి మండల పార్టీ ప్రెసిడెంట్ కాశి అబ్బిన వెంకట్రావు, పసుమర్తి రామ లక్ష్మణ్, మద్దిపాటి రవితేజ, నరిసే సోమేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వరరావు, ఒట్టికూటి అబ్బు, వాడపల్లి సుబ్బరాజు, పసల కొండ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పైబోయిన వెంకటరామయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఈర్ష్యా ద్వేషాలకు తావులేని

# ఏకైక పవిత్ర వృత్తి ఉపాధ్యాయ వృత్తి

-ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు.

వీరవల్లి జడ్పీ హైస్కూల్ పీఈటీ గుత్తా కృష్ణప్రియ 43 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు




గన్నవరం, ఏప్రిల్ 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సమాజంలో ఈర్ష్యా ద్వేషాలకు తావులేని అత్యంత పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలిగా 43 ఏళ్ల పాటు విశేష సేవలందించిన గుత్తా కృష్ణప్రియ పదవీ విరమణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి యార్లగడ్డ వెంకట్రావుతో పాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు ముఖ్య అతిథులుగా హాజరై కృష్ణప్రియను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విద్యార్థులు తమ బిడ్డల కంటే ఉన్నత స్థాయికి ఎదిగినా ఎంతో సంతోషిస్తారని, అటువంటి నిస్వార్థమైన గుణం కేవలం గురువులకు మాత్రమే ఉంటుందని కొనియాడారు. 1985లో విధుల్లో చేరిన కృష్ణప్రియ ఎంతో మంది విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా, ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మార్చిన ఘనత పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలకే దక్కుతుందని, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని గుర్తుచేశారు. రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు ఈ విభాగాలపై దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

## "నైటింగేల్ బాటలో పేదలకు సేవ చేయండి: ఎమ్మెల్యే బొలిశెట్టి"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 (అవినాష్ మారంపూడి-నేటి శుభోదయ) నైటింగేల్ ను ఆదర్శంగా తీసుకొని ఆమె చూపిన బాటలో పేదలకు వైద్య సేవలు చేయాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జ్యోతి ఎడ్యుకేషనల్ అండ్ నర్సింగ్ ఇన్స్టిట్యూట్లో నైటింగేల్ జన్మదినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ఆసుపత్రు లలో సేవలందించిన వైద్య సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సేవకులను సత్కరించడం అభినందనీయమన్నారు. అనంతరం వాణి పబ్లిక్ స్కూల్లో క్రీడోత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో జ్యోతి ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ దత్తు వెంకటేశ్వరరావు, వాణి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ, వర్తనపల్లి కాశి, పాలూరు వెంకటేశ్వరరావు, దువ్వ శ్రీను, పసల కొండ, పసుమర్తి రామ లక్ష్మణ్, ఆకాశపు స్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడలో మున్సిపల్ సేవలపై కమిషనర్ తనిఖీలు



గుడివాడ, ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ పురపాలక సంఘ పరిధిలో పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించారు. మార్కెట్ సెంటర్ సమీపంలోని మున్సిపల్ పబ్లిక్ టాయిలెట్ను పరిశీలించి టైల్స్ శుభ్రత, పరిశుభ్రత నిర్వహణ, దెబ్బతిన్న ట్యాపుల మార్పిడి, రికార్డుల సక్రమ నిర్వహణతో పాటు ప్రజల అభిప్రాయాల కోసం క్యూర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదుపరి 9వ వార్డు కొల్లడొడ్డి ప్రాంతంలోని సి & డి వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని పరిశీలించి వ్యర్థాలను వర్గీకరించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీలోని పుల్లలపాడు శ్మశానంను పరిశీలించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు వీధి దీపాల ఏర్పాటు అసంపూర్తి పనుల పూర్తి గురించి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని, క్రిమిటోరియం పనుల పూర్తి కోసం పబ్లిక్ హెల్త్ శాఖతో చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేయబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సతీష్ చంద్ర, ఏఈ రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివ లక్ష్మి మరియు సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరం బస్టాప్‌లలో బస్సులు ఆగకపోవడంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సీరియస్

-ప్రతి బస్టాప్‌లో బస్సులు తప్పనిసరిగా ఆపాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు ఆదేశం



గన్నవరం, ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం శాంతి థియేటర్ సమీపంలో బస్సు షెల్టర్ లేకపోవడం, అలాగే బస్సులు నిర్దిష్ట బస్టాప్‌లలో ఆగకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తక్షణమే స్పందించారు. అన్ని బస్టాప్‌లలో బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గన్నవరం డిపో మేనేజర్ శివాజీ ప్రతిరోజు డ్రైవర్లు, కండక్టర్లకు గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ప్రతి బస్టాప్‌లో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, వారు కోరిన స్టాప్‌లలో దింపాలని, ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులు వచ్చిన డ్రైవర్లు, కండక్టర్లను ప్రత్యేక శిక్షణకు పంపిస్తూ, అవసరమైతే వ్యక్తిగతంగా పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతిరోజు రూట్లలో పర్యటిస్తూ అన్ని స్టేజీలలో బస్సులు ఆగేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు డిపో మేనేజర్ శివాజీ వెల్లడించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## దోసకాయలపల్లిలో వైభవంగా

### శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ఠా మహోత్సవాలు

యజ్ఞాలు, హోమాలు, వేదమంత్రాలతో మారుమూరోగుతున్న దోసకాయలపల్లి గ్రామ పరిసరాలు

- పరిసర గ్రామాలను అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్న భక్తజనులు..

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలశిలోని దోసకాయలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పర్వత వర్ధినీ సమేత ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేక మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పరిసర గ్రామాల నుంచి కూడా అత్యధిక సంఖ్య లో భక్తులు భక్తి శ్రద్ధలతో తొలిరోజు పూజలకు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం నుండే ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్ఛారణలతో మారుమోగింది. వేదపారాయణ, గోపూజ, గవ్యాంత పూజలు నిర్వహించిన అనంతరం శాంతి కుంభ స్థాపన, రుద్రపంచసూక్త హోమములు మరియు నవగ్రహ హోమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. సాయంత్రం వేళ యాగశాలార్చన, బింబశుద్ధి, పంచ శయ్యాధివాసము వంటి విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. నేడు మహాకుంభాభిషేకం, ప్రధాన ఘట్టమైన పునః ప్రతిష్ఠా కార్యక్రమం రేపు (గురువారం) జరగనుంది. ఉదయం 6:00 గంటలకు మహా పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ నిర్వహించి, అనంతరం జీవన్యాసం, ప్రాణప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేకం జరగనున్నాయి. ఉదయం 10:00 గంటల నుండి భక్తులకు భారీ ఎత్తున అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం 6:30 గంటలకు శ్రీ పర్వత వర్ధినీ సమేత ఉమా రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దివ్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ ఉత్సవాలను ఆలయ కమిటీ పెద్దలు మారిన మురళీకృష్ణ, మారిన శ్రీనివాసరావు, పాకలపాటి రామచంద్రరావు, మారిన రాము, మారిన బుజ్జి, సూదిన గంగాధర్, మద్దిపాటి కిషోర్, మద్దిపాటి వెంకన్న దొర, సూదిని సుబ్బారావు తదితరులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ శుభకార్యంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు మరియు కమిటీ సభ్యులు కోరారు.

# ప్రజలకు మంచి చేయడమే మా విధానం

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



గుడివాడ ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రజలందరికీ మంచి చేయడమే కూటమి ప్రభుత్వ విధానమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అభివృద్ధిలో రాజకీయాలు ఉండవనీ ఆయన స్పష్టం చేశారు. గుడివాడ పట్టణంలో జరుగుతున్న కీలక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ప్రధానంగా రైల్వే గేట్లపై ఫ్లైఓవర్ బ్రిడ్జి, మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు, రోడ్ల అభివృద్ధి పనుల ప్రోగ్రెస్‌ను అధికారులతో కలిసి సమీక్షించారు. అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా, పూర్తి నాణ్యతతో నిర్ణీత సమయానికల్లా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే రాము ఆదేశించారు. సమస్యలు తలెత్తితే నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆయన సృష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... అన్ని అనుమతుల తర్వాత రైల్వే గేట్ల వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు సమయానికి జరిగిన, గేట్ల వద్ద రైల్వే శాఖ సాంకేతిక విభాగాల అనుమతులు, కారణంగానే ముందుకు సాగలేదన్నారు. అక్టోబర్ నాటికి మచిలీపట్నం , బైపాస్ రోడ్ల వైపు నిర్మాణ పనులు పూర్తవుతాయని వెల్లడించిన ఎమ్మెల్యే రాము అప్పటికల్లా సర్వీస్ రోడ్లను కూడా నిర్మిస్తామని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన వైపు రాకపోకలకు అనుమతించే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, పచ్చదనం అన్నీ ఉండేలా చేసిన డిజైన్ తో రూ. 1.17 కోట్లతో పార్కుని అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధి పనులన్నీ పారదర్శకంగా, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్వయంగా అభివృద్ధి పనులు పరిశీలిస్తున్నామని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఏర్పడిన తాను కొరత కారణంగా ఆర్డీవో కార్యాలయ, కార్ స్టాండ్ రోడ్ల నిర్మాణ పనులు కొంత ఆలస్యం అయ్యాయని, ఆ సమస్యను కూడా పరిష్కరించామని త్వరలో రోడ్ల పనులు ప్రారంభమవుతాయన్నారు. ఎన్.హెచ్ డి.ఈ సత్యనారాయణ, ఏఈ శరత్ చంద్ర, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, యాక్కలి మణిదీప్ పలువురు అధికారులు, అభివృద్ధి పనుల పరిశీలనలో పాల్గొన్నారు.

# డయాబెటిక్ రహిత బియ్యం



మంగళగిరి ఏప్రియల్ 22 ( నేటి శుభోదయ ):మంగళగిరి మండలం ఎర్రబాలెంలో డయాబెటిక్ రహిత బియ్యం కి సంబంధించి భావన డయా బెస్ట్ రైస్ కంపెనీవారు తమ కంపెనీని ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డయాబెటిక్ పేషెంట్స్ కి ఉచితంగా రైస్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ రైస్ వాడటం వల్ల షుగర్ ఉన్నవాళ్లు సైతం ఆరోగ్యవంతంగా జీవించవచ్చని ఆరోగ్యవంతంగా ఉండవచ్చని ఈ బియ్యంలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండి షుగర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువ అని షుగర్ ఉన్నవాళ్లే కాకుండా సాధారణ వ్యక్తులు కూడా తినటం వల్ల ప్రయోజనకరంగా ఉంటుందని భావన దయా బెస్ట్ రైస్ అధినేత సుధీర్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భావన డయాబెస్ట్రైస్ ఎండి సుదీర్ తో పాటు ఉద్యోగులు ఎర్రబాలెం ప్రజలు పాల్గొన్నారు.

## రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికిద

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత, డా. అడపా శ్రీనివాస్



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వేదికపై చాటిచెప్పిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు ముద్దుల పుత్రిక, రాజమహేంద్రవరం ఎంపీ, ఎన్డీఏ కూటమి నాయకురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజానగరం జనసేన సీనియర్ నాయకులు, ఆవ భూముల పోరాటయోధుడు అడపా శ్రీనివాస్ (బూరుగుపూడి డాక్టర్) ఎంపీ ని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పురందేశ్వరికి దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేసారు. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో పురందేశ్వరి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అడపా శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలి

- పితృవియోగంతో బాధపడుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే 'బత్తుల'



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు బుధవారం ఉదయం పరమపదించారని తెలుసుకుని హుటాహుటిన హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వారి స్వగృహనికి రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ చేరుకున్నారు. స్వర్గీయ నాదెండ్ల భాస్కర రావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారని న్యాయవాదిగా, గొప్ప రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదన్నారు. అలాగే విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి ప్రజలకు మంచి సేవలందించారని తెలిపారు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలని అలాగే వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## అనుకున్నది చేసి చూపించే వరకు నిద్రపోని వ్యక్తి పసుపులేటి వెంకటరమణ

**నభూతో నభవిష్యతే చందంగా చంద్రన్న వజ్రోత్సవ వేడుకలు**



విజయవాడ, ఏప్రిల్ 22 ( అజయ్ నారగాని,,- నేటి శుభోదయ ) తాను చేయాలనుకున్నది చేసి చూపించే పట్టుదల గల వ్యక్తి, అనుకున్నది సాధించే మనిషి పసుపులేటి వెంకటరమణ అని పలువురు కొనియాడారు. సంవత్సర కాలంగా చంద్రన్న జన్మదిన వజ్రోత్సవం వేడుక లు అత్యంతవైభవంగా నిర్వహించిన వ్యక్తి సినీ దర్శక నిర్మాత వెంకటరమణ అన్నారు. పసుపులేటి ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 20 నుంచి నుండి 2026 ఏప్రిల్ 20తేదీవరకు చంద్రన్న వజ్రోత్సవాలు జరిగింది విజయవాడలో ని హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రన్న జన్మదిన వజ్రోత్సవం వేడుకలో ఉత్తమ ఆదర్శ గృహిణి అవార్డు లు కార్యక్రమం ఘనంగా నజరిగాయి. అర్హత కలిగి కొందరికి నారా చంద్రబాబు నాయుడు ఆదర్శంగా అపర చాణక్య సీబీఎన్ అవార్డు లు వివిధ రంగాలలో అర్హత కలిగిన 76మందికి అవార్డ్స్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ సారంగా స్వామి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ పలువురు దర్శకులు, నిర్మాతలు, రాజకీయ ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సినీ నటి నటులు వివిధ రాష్ట్రాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. గత సంవత్సరం నుండి నేటి వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక వ్యక్తి చంద్ర బాబు జీవితం ఆధారంగా పుస్తకాలు రచన బయో పిక్ చిత్రీకరణ చంద్రబాబు నిస్వార్థ అభిమాని ఎలాంటి పదవి కాంక్ష లేకుండా చంద్రబాబు కీర్తిని వెండితెరకు పరిచయం చేస్తూ ధర్మచక్రం చిత్రాన్ని నిర్మించి నేటి కాలంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వివరిస్తూ“ నగ్న సత్యం రెడ్ బుక్“ చిత్రాన్ని చిత్రీకరణ పూర్తి చేస్తున్నామన్నారు. చంద్ర బాబు కి ఆత్మీయ అభిమాని. గత నాలుగు దశాబ్దాలుగా కుటుంబ సభ్యుని వలె కలసి సేవలు అందిస్తున్న నిస్వార్థ అభిమాని, ఏకైక వ్యక్తి వెంకటరమణ పసుపులేటి అని అధికారం ఉన్నా లేకున్నా ప్రతి పుట్టిన రోజును వేడుకగా నిర్వహిస్తూ తన సొంత డబ్బులతో కార్య క్రమా లు, నాటిక పోటీలు వివిధ కార్య క్రమం లు నిర్వహిస్తున్న వెంకటరమణ పసుపులేటి అనేక సందర్భాల్లో నారా వారి పల్లె లో కుటుంబ సభ్యులకు కలిసి సంక్రాంతి పండుగ చేసుకున్న సందర్భాలు అనేకమున్నాయని అన్నారు.పలు కార్య క్రమాలు చేస్తున్నా నాకు ఈ పదవి కావాలని ఏనాడు అడగని వ్యక్తి వెంకటరమణ అని అన్నారు.చంద్రన్న జన్మదిన వజ్రోత్సవం వేడుకల కార్య క్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అవార్డ్స్ తీసుకున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియ చేశారు ఈ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో డా కొప్పుల అశోక్, కొండి శెట్టి సురేష్ బాబు, రాజకీయ ప్రముకులు సినీ దర్శకులు నటి నటులు ఛైర్మెన్ అంబటి మధు మోహన్ కృష్ణ, పరుచూరి విజయ లక్ష్మీ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ కిషాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పెనకటి రాంబాబు నియామకం

**- రాంబాబు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న బిజెపి శ్రేణులు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);భారతీయ జనతా పార్టీ కిషాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పెనకటి రాంబాబును ఆ పార్టీ అధిష్టానం నియమించారు. ఈ సందర్భంగా కోరుకొండ మండలం బిజెపి నాయకులు పుష్ప గుచ్చాలు, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు అందుకుని, పార్టీని బలోపతో చేస్తారని ఆకాంక్షించారు. రాంబాబుకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజుకి, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరికి, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్రకి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు వేపకాయల కాశీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పసుపులేటి బాపిరాజు, బిజెపి ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు, తనకాల శ్రీనివాస్ నాయుడు, బిజెపి కోరుకొండ మండల ప్రధాన కార్యదర్శి బీశెట్టి సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తగరంపూడి గణపతి, తోకాడ రాజు, బిజెపి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చారి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి



పులిచెర్ల, ఏప్రిల్ 22,(నేటి శుభోదయ) :జనగణము సమర్థవంతంగా చేపట్టాలని తహశీల్దార్. జయసింహ అన్నారు. చిత్తూరు జిల్లా, పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో జనగణన సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ రాజేంద్ర, సయ్యద్ బాషా, జనగణన చేపట్టే విధానంపై సమగ్రంగా వివరించారు అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి జన గణన నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమావేశంలో ఏఎస్ఓ శ్రీనివాసులు, జన గణన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కనక దుర్గమ్మ వారికి 107.500 గ్రాముల బరువున్న బంగారు లక్ష్మీ కాసుల హారం బహుకరణ



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని శ్రీ కనకదుర్గమ్మ వారికి బుధవారం నిజామాబాద్‌లోని ద్వారకా నగర్‌కు చెందిన తోడుపునూరి శ్రీనివాస్ భారీ బంగారు ఆభరణాన్ని కానుకగా సమర్పించారు. 107.500 గ్రాముల బరువున్న బంగారు లక్ష్మీ కాసుల హారాన్ని విరాళంగా అందజేశారు. ఈ హారంలో పచ్చలు, ఎరుపు రాళ్లు (కెంపులు) పొదిగి ఉన్నాయి. ఈ బంగారు ఆభరణం విలువ సుమారు 16,30,000 నుండి 16,70,000 మధ్య ఉంటుందని అంచనా. ఈ హారాన్ని సంబంధిత ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణం





విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో బుధవారం వైశాఖ శుద్ధ షష్టి పర్వదినాన్ని పురస్కరించుకుని “శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం'' అత్యంత వైభవంగా జరిగింది. దేవస్థానం నిర్ణయం మేరకు ప్రతి నెల ‘శుద్ధ షష్టి‘ తిథి రోజున నిర్వహించే ఈ క్రతువులో భాగంగా ఉదయం 9:00 గంటలకు కొండపైన ఉన్న కళావేదిక వద్ద అర్చక స్వాములు వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని జరిపించారు.ఈ దివ్య కళ్యాణ మహోత్సవంలో దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) పాల్గొని, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించడం లేదా పూజలో పాల్గొనడం వల్ల కుజ దోష నివారణ, వివాహ ప్రయత్నాల్లో ఆటంకాలు తొలగడం, సంతాన ప్రాప్తి మరియు శత్రు విజయాలు కలుగుతాయని అర్చకులు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ జరిగింది.

# “పోలవరం“ మాత్రం ముమ్మాటికీ ఆంధ్రాకు “నాయుడి“ వరం




అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, “నేటి శుభోదయ “ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: పోలవరం ప్రాజెక్టు అంటే కేవలం కాంక్రీటు, స్టీలు నిర్మాణం మాత్రమే కాదు. ఇది దశాబ్దాల రాజకీయ మలుపులు, కోర్టు గొడవలు, కాంట్రాక్టు సంస్థల మార్పుల సమాహారం.ఈ ప్రాజెక్టు నిర్మాణ చరిత్ర ఒక థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ కంటే తక్కువేమీ కాదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, పర్యావరణ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా పోలవరం ప్రాజెక్టు కట్టే చోట కాకుండా బయట కాలువలు మొదలెట్టి, మట్టిపనులు మాత్రం చేసి, డబ్బులు చేసుకుని పాడుబెట్టాడు వైఎస్ రాజశేఖరరెడ్డి.అదే పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా విభజన సమయంలో హామీ ఇచ్చింది కాంగ్రెస్.2013లో పోలవరం ప్రధాన ప్రాజెక్టును దక్కించుకున్న ట్రాన్స్‌ట్రాయ్ సంస్థపై అందరికీ భారీ ఆశలు ఉండేవి. కానీ, నిర్మాణంలో వేగం తగ్గడం, అనుకున్న సమయానికి పనులు పూర్తి కాకపోవడం, చివరకు ఆ సంస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో, ఈ సంస్థ ‘సిసిఫియన్ టాస్క్‘ (సిద్ధాంతపరంగా అసాధ్యమైన పని)గా మిగిలిపోయింది.చంద్రబాబు నాయుడు హయాంలో అనుమతులు తీసుకొని, పర్యావరణం మీద, అక్కడ గట్టు మీద వేసే మట్టి మీద కూడా వైకాపా లాంటి పార్టీల తరపున కోర్టులకు వెళ్లిన వారికి సమాధానాలు చెబుతూ, నిధుల కోసం



కేంద్రం అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ 70 శాతం పైగా పనులు పూర్తి చేశారు.ఆ సమయంలో నిర్మాణ సంస్థ ట్రాన్స్‌ట్రాయ్ దివాళా పరిస్థితిలో ఉండడంతో ‘స్పీడ్‘ పెంచేందుకు కేంద్రానికి వినతులు చేసి నవయుగ సంస్థను రంగంలోకి దించారు. ప్రపంచ రికార్డులు నెలకొల్పుతూ నిర్మాణం జరిగింది. జనం బస్సుల్లో వెళ్లి ఆ భారీ నిర్మాణాలు చూస్తూ ఔరా అని ఆశ్చర్యపోయారు. అంత దూరం వచ్చిన వారికి భోజనాలు కూడా పెట్టేవారు. జగన్ రాగానే నవయుగ సంస్థను మార్చడం కోసం పాత ఒప్పందాలను ‘రివర్స్ టెండరింగ్‘ అనే కొత్త పరిభాషతో వెనక్కి తీసుకోవడంతో, నవయుగ సంస్థ ప్రాజెక్టు నుండి తప్పుకోవాల్సి వచ్చింది. పనులు ఆగిపోయాయి. నిర్మాణ కార్మికులు, యంత్రాలు తరలిపోయాయి. ఆ ప్రాంతం బోసిపోయింది. ఎవరినీ అటువైపు కన్నెత్తి చూడనిచ్చేవారు కాదు. దరిదాపులకు కూడా రానిచ్చేవారు కాదు.వరదల లోపు ఆపకుండా పూర్తి చేయాల్సిన పనులను ఆపేసి చేసిన ఆలస్యం, వరదల మీద వరదలతో డయాఫ్రమ్ వాల్ నీట మునిగింది. రివర్స్ టెండరింగ్ ప్రక్రియలో గెలిచి రంగంలోకి దిగిన మేఘా ఇంజనీరింగ్, మళ్లీ భారీ యంత్రసామగ్రిని సమకూర్చుకుని కార్మికులను మోహరించి పనులను మొదలుపెట్టింది.అయినా అటు ఎవరినీ రానివ్వలేదు జగన్ సర్కార్. చివరికి మునిగింది అని తేలింది. చంద్రబాబు వచ్చారు. చూసి నిర్వేదంతో గద్గద స్వరంతో తీవ్ర నష్టాన్ని అంచనా వేసి, ఇంజనీర్ల సహకారంతో ఏమి చేయాలన్నది ఆలోచిస్తానని ముందుకు తీసుకువెళతానని ప్రజలకు ధైర్యం చెప్పారు. రౌతు కొద్దీ గుర్రం జగన్ తెచ్చిన కాంట్రాక్టరును మార్చలేదు. మార్చితే ‘రెడ్డి వచ్చే మళ్లీ మొదలెట్టె‘ సామెత లెక్కన యంత్రాలు, సామగ్రి, కార్మికులను మార్చితే జరిగే ఆలస్యంతో సమయం వృథా అవుతుంది. అంతర్జాతీయ స్థాయి నిపుణులను పిలిపించి, దేశ ఐఐటీ నిపుణులతో మన ఇంజనీర్లను, కాంట్రాక్టు సంస్థను సమన్వయం చేసి వేల కోట్ల నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి వినతులు చేసి, వారు కూడా వచ్చి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చేస్తూ పట్టాలకెక్కించారు. పరుగులు పెట్టిస్తున్నారు. మధ్య మధ్యలో నిర్వాసితుల పరిహారాలు ఇస్తూ నిత్యం పర్యవేక్షిస్తూ గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తూ సమీక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడి చేతిలోనే పోలవరంలాంటి ప్రాజెక్టు పూర్తవుతుంది అని చరిత్ర వేచి చూసింది. ఈ భారీ బహుళార్థ సాధక ప్రాజెక్టు నదుల అనుసంధానం ఆశలకు ఊపిరిపోసి రాష్ట్రం అంతా సుభిక్షంగా ఏ భారీ పరిశ్రమ వచ్చినా నీటి కొరత లేకుండా ఆంధ్రాకు వరం కానుంది. సోమవారం రోజును పోలవారం అని భావిస్తూ వారం వారం మొదటి రోజు దాని మీద శ్రద్ధ పెట్టిన నాయుడు కాకుంటే మిగిలిన జాతీయ ప్రాజెక్టుల లెక్కన దశాబ్దాల పాటు నత్తనడకన సాగుతూ బడ్జెట్ పెరుగుతూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండిపోయేది. పోలవరం మాత్రం ముమ్మాటికీ ఆంధ్రాకు నాయుడివరం అని చెప్పక తప్పదు మరి.



## ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్ అమలుపై వేగవంతమైన అడుగులు

**- ఉన్నత స్థాయి సంస్థలతో ఈవో శీనానాయక్ సమీక్ష**



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- దక్షిణ భారత దేశపు ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఇంద్రకీలాద్రిని, పరమ పవిత్రమైన కృష్ణా నదీ తీరాన ఒక “అంతర్జాతీయ ఆధ్యాత్మిక గమ్యస్థానంగా“ తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ మహత్తర కార్యంలో భాగంగా, దేవస్థాన ఈ.ఓ వీకే శీనా నాయక్ బుధవారం దేవస్థాన ఇంజినీరింగ్ అధికారులు, బెంగళూరుకు చెందిన చీ×=వీ, విజయవాడ ౹ూౌూ ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ మాస్టర్ ప్లాన్ కేవలం భౌతిక నిర్మాణాల కోసం మాత్రమే కాదు, ఇంద్రకీలాద్రిపై అడుగుపెట్టిన ప్రతి భక్తుడికి “అమ్మవారి దివ్య స్పర్శ“ కలిగేలా ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. కొండ పైన అమ్మవారిని దర్శించుకుని, కిందకు చూస్తే పరవళ్లు తొక్కుతున్న పవిత్ర కృష్ణా నదీ సౌందర్యం భక్తుల మనసును పరవశింపజేస్తుంది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా నదీ తీరంతో ఆధ్యాత్మిక అనుసంధానం కలిగేలా వ్యూ పాయింట్లు, ధ్యాన కేంద్రాలను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయనున్నారు.ఇంద్రకీలాద్రి చరిత్రలో మైలురాయిగా నిలిచే ‘పాశుపాతాలయం‘ నిర్మాణానికి అవసరమైన భూగర్భ పటిష్టతపై చీ×=వీ శాస్త్రవేత్తలు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. ఇది భక్తులకు పురాతన ఆలయ వైభవాన్ని, ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించనుంది.సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఎదుర్కొంటున్న పార్కింగ్ సమస్యలు, ఇరుకైన మార్గాలను తొలగించి, విశాలమైన క్యూ కాంప్లెక్స్‌లు, రెండవ ఘాట్ రోడ్ నిర్మాణం ద్వారా సాఫీగా దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పార్కింగ్ ఇబ్బందులు కలగకుండా, అందుబాటులో ఉన్న స్థలాన్ని గరిష్టంగా వినియోగించుకునేలా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు అత్యంత కీలకమైన రెండవ ఘాట్ రోడ్ నిర్మాణానికి సంబంధించి సాంకేతిక అంశాలపై చీ×=వీ, ౹ూౌూ అధికారులతో చర్చించారు.అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సుందరీకరణ పనులు, ౹ూౌూ వారు అందించే ప్లాన్స్‌ను సమన్వయం చేసుకుంటూ ఇంద్రకీలాద్రిని అత్యంత సుందరమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు.స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవ రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన నిర్ణయాల ఫలితంగానే చీ×=వీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఇంద్రకీలాద్రిపై సర్వే నిర్వహించాయని ఈవో తెలిపారు.“ప్రభుత్వం ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్ అమలుకు కంకణం కట్టుకుంది. లక్ష్యానికి అనుగుణంగా ఇంజినీరింగ్ సిబ్బంది అంకితభావంతో ముందుకు సాగాలి. కొండ చరియల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటూనే, భక్తుల సౌకర్యార్థం సమిష్టిగా పనిచేయాలి“ అని ఆయన పిలుపునిచ్చారు.“అమ్మవారి పాదాల చెంత భక్తుడికి కలిగే అనుభూతి వర్ణనాతీతం. ఆ ఆధ్యాత్మిక అనుభూతిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఇంద్రకీలాద్రి భారతదేశంలోనే అత్యంత సురక్షితమైన, సుందరమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లబోతోంది“ అని ఈవో శీనా నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.వచ్చే వారంలో రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో జరగనున్న సమావేశంలో ఈ మాస్టర్ ప్లాన్‌కు అంతిమ రూపం ఇచ్చి, పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు ఈవో వెల్లడించారు.ఇంద్రకీలాద్రి పటిష్టత కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ చీ×=వీ ఇస్తున్న సాంకేతిక నివేదిక ఈ అభివృద్ధి పనులకు ఒక “దివ్య రక్షణ కవచం“లా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం ఈఈ కోటేశ్వరరావు, రమాదేవి , డీఈ రవీంద్రనాథ్ ఠాగూర్, ఇతర సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని ఇబ్రహీంపట్నం దాసంజనేయ స్వామి గుడి మెట్ల పై మోకాళ్ళ మీద ప్రదక్షిణలు చేసిన జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ నేతలు...!!



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల అస్వస్థతకు గురైయ్యారు దింతో ఆందోళనకు గురైన మైలవరం నియోజకవర్గ జనసేన నేతలు, వీర మహిళలు ఇబ్రహీంపట్నం దాసంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల్లోకి రావాలని, కూటమి పాలనలో రాష్ట్రం సుభ్బిక్షంగా ఉండాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల గాంధీ మెట్ల మీద మోకాళ్ళ ప్రదక్షిణాలు చేసి అధినేత పై అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పార్టీ నేతలు, మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ పోనకళ్ళ నవ్యశ్రీ, కొండపల్లి మునిసిపాలిటీ కోఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నానీ ,కొండపల్లి



మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ ,మైలవరం మండల ఉపాధ్యక్షులు ఉదయ్ ,జి కొండూరు మండల అధ్యక్షులు ఎర్రబోలు నరసింహారావు, తుమ్మలపాలెం అధ్యక్షులు చెల్లి కోటేశ్వరరావు ,చెల్లి చంటి ,అర్జా శ్రీధర్ ,బాబీ ,రాగాల నానీ ,అనిత,వెంకటస్వామి ,రామారావు వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో పర్యాటకశాఖ, పురావస్తు శాఖ అధికారులతో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కొండపల్లి ఖిల్లా అభివృద్ధికి, కిలా పైకి పర్యాటకులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్రంగా చర్చించారు. ప్రస్తుతం ఖిల్లా పైకి మెట్ల నడక మార్గం, పశ్చిమ ఇబ్రహీంపట్నం వైపు నుంచి రోడ్డు మార్గాలు ఉన్నాయి. కొండపల్లి ఖిల్లా పైకి రోప్ వే మార్గాన్ని కూడా నిర్మించాలన్నారు. అలాగే ఖిల్లాపై లేజర్ షోతో పునః ప్రారంభించాలన్నారు. పర్యాటక శాఖ టూరిజం కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ద్వారా ఖిల్లాకు రవాణా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొండపల్లి బొమ్మలు, కృష్ణ గోదావరి నదిలో నదుల అనుసంధానం పవిత్ర సంగమం, కొండపల్లి కోట వైభవం, వీటన్నింటి గురించి వివరిస్తూ ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను విస్తృతంగా ప్రచారం చేసి పర్యాటకులను ఆకర్షించాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. కొండపల్లి కూడా ఇప్పటికే అమరావతిలో భాగమైనందున రాజధానికి వచ్చే విదేశీ పర్యాటకులు కూడా కొండపల్లి కోట, ఖిల్లా, బొమ్మలతో పాటు మన ప్రాంతాన్ని సందర్శిస్తారన్నారు. అంతేకాకుండా సాహస యాత్రకు, పర్వతాల అధిరోహణకు, ట్రెక్కింగ్, ర్యాప్లింగ్ కూడా కొండపల్లి ఖిల్లా అనువుగా ఉన్నందున యువత ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటారని అన్నారు. కొండపల్లిని పర్యాటకం పరంగా సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలు అన్నీ సద్వినియోగం పరుచుకుంటామన్నారు. ఈ విషయంపై తగు ప్రతిపాదనలు రూపొందించి మంత్రి దుర్గేష్ తో పాటు, రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు.

## వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- 23వ డివిజన్‌లోని భిషప్ అజారయ్య




స్కూల్‌లో వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా కారుణ్య హెల్త్ ఆర్గనైజేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ కాటన్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు హాజరై విద్యార్థులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు కాటన్ బ్యాగుల ప్రాముఖ్యతను వివరించి, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరాన్ని వివరించారు. చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి కర్తవ్యమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు, దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలన దిశగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు పలు చర్యలు తీసుకుంటున్నారని, అయితే ఈ లక్ష్య సాధనలో ప్రజలు, వ్యాపారస్తులు కూడా సమానంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు.” అనే నినాదంతో కారుణ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తితో సాగడం అభినందనీయం అన్నారు. పాఠశాలల స్థాయిలోనే విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తూ, ప్రత్యామ్నాయంగా కాటన్ మరియు గన్నీ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేయడం వల్ల భూమి, నీటి వనరులు తీవ్రంగా కాలుష్యానికి గురవుతున్నాయని, పశువులు వాటిని తిని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్లాస్టిక్ వస్తువు పూర్తిగా కరిగేందుకు వేల సంవత్సరాలు పట్టే పరిస్థితుల్లో, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను సరైన విధంగా నిర్వహించడం అత్యవసరం అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి పాఠశాలకు విస్తరించి, భవిష్యత్తులో సెంట్రల్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, కారుణ్య హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఐతీ. విజయరాజ్ . గడ్డం , లలిత నాగంబికా తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- తూర్పు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని ఎప్పటికపుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళుతున్నానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. బుధవారం ఉదయం తూర్పులోని 14వ డివిజన్ దర్శిపేటలో పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. అక్కడ మురుగునీటి కాలువలు, భూగర్భ డ్రైనేజీలను ఆయన స్వయంగా పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల కార్పొరేషన్ అధికారులను గద్దె ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వాటిని పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తున్నానని చెప్పారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటేనే వారి సమస్యలను తెలుస్తాయని అన్న నందమూరి తారక రామారావు చెప్పారని అప్పటి నుంచి తాను ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కూడా ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటున్నారని చెప్పారు. తూర్పులోని సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నారని గద్దె చెప్పారు. ఇప్పటికే తూర్పు నియోజకవర్గ పరిధిలో పలు ప్రధాన, అంతర్గత రహదారులను నిర్మాణం చేశామని, త్వరలోనే మిగిలిన రహదారుల నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తామన్నారు. స్ట్రామ్ వాటర్ నిధులతో చేపట్టే పనులతో డ్రైనేజీ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయని తెలిపారు. తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే గద్దె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పార్టీ నాయకులు కర్ణా రమేష్, చిక్కా చిన్న నరసయ్య, చిక్కా సునీల్, యాదగిరి, కొండలు, షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల విజేత చైత్రదీపిక కు వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అభినందనలు



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో ఎన్నో పతకాలను సాధించిన చైత్రదీపిక ను విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో అభినందించారు. తైవాన్‌లో ఈ నెల 11 నుండి 19వ తేదీ వరకు జరిగిన '2026 తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్స్'లో చైత్రదీపిక భారతదేశం తరపున పాల్గొని, మెరుగైన ప్రతిభను చూపి యూత్ కేటగిరి లో ఇన్ లైన్ ఈవెంట్ లో రజత పతకం, సోలో డాన్స్ ఈవెంట్ లో కాంస్య పతకం, క్యాడెట్ కేటగిరి లో షో గ్రూప్ ఈవెంట్లో రజత పతకాలు సాధించి వరుసగా నాలుగోసారి అంతర్జాతీయ స్థాయిలో తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో దేశానికి విశేషమైన గౌరవాన్ని తీసుకొంచింది. చైత్ర ఈ విజయాలు తో 61 పతకాలు సాధించి తన ప్రతిభను చాటుకుంది. భారతదేశం తరుపున స్కేటింగ్ లో ఆరు దేశాలకు (జపాన్, కొరియా, యుక్రెయిన్, ఆస్ట్రేలియా, నమీబియా, నైజీరియా) దీటైన పోటీ యిచ్చి మూడు పతకాలు సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొంచింది. గత 2023, 2025లలో చైనా,తైవాన్ మరియు ఆస్ట్రేలియాలో లో జరిగిన 19వ ఆసియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ (వరల్డ్ స్కేటింగ్ అసోసియేషన్), తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్స్ మరియు వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె పలు విభాగాల్లో ఏడు బంగారు పతకాలను గెలుచుకుని అంతర్జాతీయ స్థాయిలో దేశానికి విశేషమైన గౌరవాన్ని తీసుకొంచింది. దేశానికి, రాష్ట్రానికి, జిల్లా కు క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటింది. చైత్రదీపిక ను పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, కుటుంబసభ్యులు ఆమెను అభినందించారు. టీం ఇండియా రోలరు స్కేటింగ్ కోచ్ పి. సత్యనారాయణ ను ప్రత్యేకంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు అభినందించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అంతర్జాతీయ ఐస్ స్కేటర్ చైత్ర దీపిక ×ఎవ గాఞ్ఙఅస్త్ర చాంంశీఎఞ్ఙఅశీఅ శీట ×అఎఞ్ఙ నిర్వహిస్తున్న జాతీయ ఐస్ స్కేటింగ్ శిబిరానికి ఎంపికయ్యింది .ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణ శిబిరం ఈ నెల 26 నుండి మే 9 వరకు ఞ్ఙష్ఞ్ఙఞ్ఙ గాతీఞ్ఙజూ గాజూశీతీం జశీశ్రీశ్రీవస్త్రవ, ఐవష్ట్రఞ్ఙఎబఅ లో నిర్వహిస్తారు. దీపిక ఈ జాతీయ శిబిరంలో నిపుణుల పర్యవేక్షణలో అధునాతన శిక్షణ పొందడం ద్వారా ఆమె ప్రతిభ మరింత మెరుగుపడి, రాబోయే జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సిద్ధమవుతుంది. ఆమె సాధిస్తున్న విజయాలు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం కాగా, ఈ శిబిరానికి ఎంపిక కావడం ఆమె కృషి, ప్రతిభ, పట్టుదలలకు నిదర్శనం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడ మునిసిపల్ కమీషనర్ ను వారి కార్యాలయంలో చైత్ర బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రని కు, జిల్లా కు విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని మునిసిపల్ కమీషనర్ ఆమెకు సూచించారు.

## కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం




విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత ప్రతి ఒక్కరిదని విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఉదయం కలరో హాస్పిటల్, చిట్టినగర్, గాంధీ హిల్ వన్ టౌన్ లో వర్ల్డ్ ఎర్త్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వారి బాధ్యతగా నిర్వహించాలని, ఆరోగ్యకరమైన శ్వాస పీల్చేందుకు ఆక్సిజన్ ఎంతో అవసరం అయినందున అవి మొక్కల ద్వారా వస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. తాజాగా కార్పొరేషన్ ప్రజలకు ఉచితంగా పూల పండ్ల మొక్కలను పంపిణీ చేసి పర్యావరణం కోసం ప్రజల్లో మొక్కల పట్ల బాధ్యత కల్పించేందుకు అటువంటి కార్యక్రమాన్ని తెలిపారు. మరోవైపు నగరంలో డివైడర్ల పైన, రోడ్లకు ఇరువైపులా, పార్కుల్లో, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రదేశాలలో వర్టికల్ గార్డెన్స్ వంటి కార్యక్రమాలు చేపట్టి కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. నగరపాలక సంస్థతో కలిసి వన్ ఎర్త్ వన్ లైఫ్ వారు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, మొక్కలు మన జీవానికి ప్రాణాధారం అని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షిస్తే పచ్చదనం పెరిగి ఆరోగ్యకరమైన నగరం, సుస్థిరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని అని తెలిపారు.ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ ఫౌండర్ & అడ్మిన్ లీలా కుమారి ఏలూరి మాట్లాడుతూ, తల్లి తన శిశువును తొమ్మిది నెలలు మోస్తే, ఈ భూమి సమస్త జీవజాతిని జీవితాంతం మోస్తోంది. అందుకే ఈ పవిత్ర భూమిని కాపాడుకుందాం, పరిరక్షిద్దాం, భావితరాలకు అందంగా అందించుదాం అని పిలుపునిచ్చారు.చిట్టినగర్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులకు బ్యాన్ ప్లాస్టిక్' పై అవగాహన కల్పించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ కాటన్ సంస్థకు చెందిన కృష్ణ ప్రసాద్, మద్దిరాల కమలాకరరావు, హారతి, వసంత, జగదీష్, తూనుగుంట్ల శేఖర్, వెంకటేష్, గాంధీ హిల్ ఫౌండేషన్ మేనేజర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పాఠశాలల వార్షికోత్సవాలు



పులిచెర్ల, ఏప్రిల్ 22,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, ఎల్లంకివారిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రవి, బండమీద కొత్తూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాలల వార్షికోత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య బోధన చక్కటి భవనాలు మధ్యాహ్న భోజన పథకం తల్లికి వందనం ఉన్నాయని తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి బలోపేతం చేయాలని అన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మైలవరంలో మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 22 (నేటి శుభోదయ):- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, రుచి శుచితో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం దేవుని చెరువులో ఎంపీపీ పాఠశాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం మద్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. స్థానిక నేతలకు సమాచారం లేకుండా లోనికి ఎవ్వరినీ రానీయకుండా నేరుగా భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను ప్రశ్నించారు. వారానికి ఎన్నిసార్లు గుడ్లు పెడుతున్నారని, చిక్కీలు రోజూ ఇస్తున్నారా? అని అడిగారు. దీనికి విద్యార్థులు సమాధానం ఇస్తూ ప్రతిరోజు భోజనం బాగుంటుందని, వారానికి ఐదుసార్లు గుడ్లు ఇస్తున్నారని, చిక్కీలు ప్రతిరోజు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు.నిజం చెబుతున్నారా? లేదా ఊరికే భోజనం బాగుంటుందని చెబుతున్నారా? అని మరోసారి ప్రశ్నించగా, నిజమే చెబుతున్నామని చిన్నారులు ముక్తకంఠంతో చెప్పారు.విద్యార్థులతో మమేకమై వారితో మాట్లాడి కుశల ప్రశ్నలు వేశారు. వారి కుటుంబ నేపథ్యంతో పాటు తల్లిదండ్రులు ఏం పనులు చేస్తున్నారు? అందరూ బాగానే ఉంటున్నారా? అని ప్రశ్నించారు.ఇద్దరు బాలికలు తండ్రి ఆదరణ లేకుండా దూరంగా ఉంటున్న వైనాన్ని గుర్తించి వారి వివరాలు నోట్ చేసుకోవాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. వారికి చేయూతనివ్వాలని నిర్ణయించారు.మైలవరం దేవుని చెరువులో మొత్తం సిమెంట్ రోడ్లు నిర్మించారని ఓ విద్యార్థి ఎమ్మెల్యేకు చెప్పి కృతజ్ఞతలు తెలిపాడు. ఇతనికి సామాజిక స్పృహ బాగుందని, భవిష్యత్తులో నాయకునిగా ఎదుగుతాడని పేర్కొన్నారు.విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించారు. 25 శాతం మంది విద్యార్థులు హాజరు కాలేదన్న విషయాన్ని గుర్తించి ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని ఉపాధ్యాయులు సమాధానం ఇచ్చారు.అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. నమోదు చేసిన వివరాలు ప్రకారం గుడ్లు, బియ్యం, చిక్కీల నిల్వలు ఖచ్చితంగా ఉన్నాయి. మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ లక్ష్యాల మేరకు అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదేశించారు.అనుకుంటే సాధించలేనిది ఏది లేదని, చిన్నారులు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజా సమస్యల పరిష్కార వేధికకు పోటెత్తిన జనం



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో బుధవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజా సమస్యల పరిష్కారం వేదిక నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రజలు తమ సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి విన్నవించి పరిస్కారం చూపాలని వందలాదిగా జనం తరలివచ్చారు. ఎంపీ కి విన్నవించుకునేందుకు వచ్చిన వారందరితో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓపికగా వారి సమస్యలు విని వారి వినతి తీసుకున్నారు. ప్రభుత్వ శాఖల వారిగా ప్రజల వినతులు సంబంధిత శాఖల అధికారులు ఎంపీ పంపి త్వరగా పరిష్కారం చూపాలని కోరారు. కొన్ని సమస్యలు ఫోన్ ద్వారా ఆయా శాఖ అధికారులకు పంపి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. రెవిన్యూ



శాఖ వినతి పత్రాలు అధికంగా రావడంతో వాటి పరిస్కారం కొరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సహకారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మీ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ప్రజలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

## రూల్స్ పాటించని వేళా....!



ఖమ్మం, నేటి శుభోదయ ::: ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా కెపాసిటీకి మించి టూ వీలర్స్ పై ఇద్దరు ప్రయాణం చేయ వలసి ఉండగా నలుగురు, ఐదుగురు ప్రయాణం చేస్తూ ప్రమాదాల పాలవుతున్నారు. కుటుంబ సభ్యులు సైతం చిన్నపిల్లలను టూ వీలర్ ట్యాంక్ పైన కూర్చోబెట్టి దూర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు ఇది అత్యంత ప్రమాదకరమైన అంశం చాలామంది ప్రమాదాలు గురై మరణించిన సంఘటన కూడా ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థులు లెక్కకు మించి టు వీలర్ పై ప్రయాణం చేస్తూ అతివేగంగా ప్రయాణిస్తూ విన్యాసాలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగించుతూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. వీరికి రాత్రి పగలు అంటూ లేక అంతేకాకుండా కెపాసిటీకి మించి టూ వీలర్ పై బరువులు వేస్తూ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే కొన్ని టు వీలర్స్ కి నేమ్ ప్లేట్లు ఉండవు మరికొన్ని వాటికి నెంబర్లు సరిగ్గా ఉండవు. తెలివిగా ప్రమాదాలు చేసి తప్పించుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. కొన్నిచోట్ల ఆటోలలో సైతం ట్రాలీలో సైతం ఎక్కువ మందిని ఎక్కించుకొని అధిక స్పీడ్ గా పోతూ ప్రమాదాలు కొనితెస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కించుకోవటమే అందుకు కారణం. ఇటీవల కాలంలో మరింత ఎక్కువైంది . ఇటువంటి ప్రయాణాలు కావున ఇటువంటి వాటిని నివారించాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఎంతైనా ఉంది ఇలా వదిలేస్తే పేట్రేగిపోయి లెక్క లేని తనం పెరిగిపోయి ప్రయాణాలు సాగించే అవకాశం ఉంది తస్మాత్ జాగ్రత్త.



## గౌరంపాలెంలోని సేంద్రియ పంటలను పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధికమలాకర్) తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట మండలం తాతకుంట్ల శివారు గౌరంపాలెం గ్రామంలో ప్రకృతి సేంద్రియ వ్యవసాయ పంటలను పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం కొరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో విస్తృతంగా రైతులకు సమావేశాలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ రైతులలో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేకమైన శ్రద్ధను చూపిస్తూ ఈరోజు గౌరంపాలెం గ్రామంలో చాపలమడుగు లక్ష్మి అనే మహిళా రైతు సహజ సిద్ధంగా పండిస్తున్న ఆకుకూరలు, కూరగాయల తోటలను లక్ష్మీ శా స్వయంగా పరిశీలించి ఆమెను అభినందించటం జరిగింది ప్రజలంతా ఇలాగే ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరూ ఈవిధంగా సేంద్రియ పంటలు పండించి తాము ఉపయోగించుకుని తదుపరి ఇతరులకు కూడా సరఫరా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ లక్ష్మీ కళ్యాణి ,ఎంపీడీవో చిన రాట్నాలు ,ఏపీఓ రాజారావు ,వ్యవసాయ అధికారులు,సచివాలయ సిబ్బంది మరియు స్థానిక కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లయన్ డాక్టర్ యన్ టి వెంకటేశ్వరరావు, గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు కలెక్టర్ లక్ష్మీ శా ను గౌరవంగా ఆహ్వానించి పూల బొకేలతో స్వాగతిస్తూ శాలువాలతోను పూలమాలతో ఘనంగా సన్మానించిన



అనంతరం గ్రామములో చెయ్యవలసిన ఉన్న కొన్ని అభివృద్ధి విశయాలను స్థానిక గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకురావటంతో గ్రామ అభివృద్ధి విషయంలో స్థానిక అధికారులతో పరిశీలించి మంచి జరిగేలా ప్రణాళిక రూపకాల్పన చేపిస్తానని భరోసా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో కోలేటి రంగారావు,మేడా రాజశేఖర్, పూలపాక శ్రీనివాసరావు, దమ్మలపాటి మురళి కృష్ణ, దమ్మలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు సిద్ధ మఠానికి కంబాల 10 లక్షల రూపాయలు భారీ విరాళం

### సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, ( రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి చెక్ అందజేత



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.); సనాతన ధర్మ పరిరక్షణ కోసం అలుపెరగని కృషి చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏజెన్సీ ప్రాంతమైన. పాడేరులోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంమైన శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ దయానిధి మహర్షి సిద్ధ మఠం అభివృద్ధికి కంబాల శ్రీనివాసరావు 10 లక్షల రూపాయలు భారీ విరాళాన్ని అందించారు. సిద్ధ మఠం అభివృద్ధికి సహకారం అందించాలని, ట్రస్ట్ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన ట్రస్ట్ అభివృద్ధి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. మంగళవారం రాత్రి సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, (రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి 10 లక్షలు రూపాయలు విరాళం చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు సిద్ధ మఠం వంటి సేవా కేంద్రాలు ఎంతో అవసరం అన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక విలువలను కాపాడటంలో మఠాలు చేస్తున్న కృషికి అండగా నిలవాలనే సంకల్పంతో, భగవాన్ శ్రీ దయానిధి మహర్షి ఆశీస్సులతో పాడేరు ప్రాంతంలో ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని, ధర్మ పరిరక్షణ కోసం ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో కంబాల శ్రీనివాసరావు చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు హిందూ సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, పలువురు మఠం ప్రతినిధులు కొనియాడారు.

## ఎస్వీయం లో ఘనంగా 'కే.జి. వర్సిటీ గ్రాడ్యుయేషన్' వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస నగర్ లోని ఎస్. వి. యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల నందు విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే (పట్టా ప్రధానోత్సవం) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చిన్నారి విద్యార్థులు తమ తొలి విద్యా అంకాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రాథమిక విభాగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు, డైరెక్టర్ ఉమా కిషోర్ విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.

అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరినీ ఆనందపరిచారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించి, వేదికపై నడుస్తూ పట్టాలు అందుకుంటున్న దృశ్యం తల్లిదండ్రులను ముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ "పిల్లల భవిష్యత్తుకు పునాది పడేది ఇక్కడే. కేవలం చదువు మాత్రమే కాకుండా, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే మా లక్ష్యం అని, చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, వారి విద్యా ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు . కే.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుందని, నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగు పెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ, యూనివర్సిటీ స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రీ పట్టా ఇస్తున్నట్లుగా కే.జి. గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నందుకు ఆనందంగా వుందని తెలియజేశారు.డైరెక్టర్ ఉమా కిషోర్ మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు.

దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించడం వలన వారిలో శ్రమైక జీవన సౌందర్యాన్ని తెలుసుకోగలగడంతో పాటు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన బోధన చేస్తున్నామంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందనలు, ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ముందస్తు నివారణ చర్యలు, జాగ్రత్తలు పాటిస్తే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు




టైప్-2 డయాబెటిస్ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న దీర్ఘకాలిక వ్యాధి. ఈ వ్యాధిలో శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా వినియోగించుకోలేకపోతుంది. ప్రధానంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం లేదా శరీరం సరిపడా ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. సరైన నియంత్రణ లేకపోతే కిడ్నీ సమస్యలు, అంధత్వం, గుండె జబ్బులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కుటుంబ చరిత్ర టైప్-2 డయాబెటిస్‌కు ముఖ్యమైన రిస్క్ ఫ్యాక్టర్. తల్లిదండ్రులు లేదా సోదరులు ఈ వ్యాధితో బాధపడితే, కుటుంబంలోని ఇతరులకు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనికి జన్యుపరమైన కారణాలతోపాటు కుటుంబంలో ఒకే విధమైన ఆహార అలవాట్లు, జీవనశైలి కూడా కారణం అవుతాయి. ఇలాంటి కుటుంబాల్లో ఇన్సులిన్ రెసిస్టెన్స్ లేదా మెటబాలిక్ సమస్యలు ముందుగానే కనిపించే అవకాశం ఉంటుంది. అయితే కుటుంబ చరిత్ర ఉన్నా కూడా ముందస్తు జాగ్రత్తలతో ఈ వ్యాధిని నివారించడం లేదా ఆలస్యం చేయడం సాధ్యమేనని నిపుణులు చెబుతున్నారు.

## బరువును నియంత్రించాలి..

మొదటగా బరువును నియంత్రించడం చాలా ముఖ్యం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో ఆరోగ్యకరమైన బరువును నిర్వహించాలి. ప్రస్తుతం ఉన్న బరువులో కేవలం 5 నుంచి 7 శాతం తగ్గించినా టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా పొట్ట చుట్టూ ఉండే కొవ్వు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు ప్రధాన కారణం కాబట్టి దాన్ని తగ్గించడం అవసరం. రెండవది అధిక ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి. పప్పులు, ఆకుకూరలు, గింజలు, పూర్తి ధాన్యాలు వంటి ఆహారాలు రక్తంలో చక్కెర శోషణను నెమ్మది చేస్తాయి. చక్కెర కలిగిన పానీయాలు, సోడాలు, జ్యూసులను తగ్గించి నీరు లేదా హెర్బల్ టీ వంటి వాటిని తీసుకోవడం మంచిది. ప్లేట్ మెథడ్ పాటించడం ద్వారా సమతుల ఆహారం తీసుకోవచ్చు.

## వ్యాయామం అవసరం..

మూడవది శారీరక చురుకుదనం పెంచాలి. వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు వ్యాయామం చేయాలి. అలాగే వారంలో రెండు సార్లు వెయిట్ ట్రైనింగ్ లేదా బాడీవెయిట్ వ్యాయామాలు చేయడం ద్వారా కండరాల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. నాలుగవది రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. ముఖ్యంగా 35 సంవత్సరాలకు పైబడినవారు లేదా ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, HbA1c వంటి పరీక్షలు చేయించుకోవాలి. ప్రీ-డయాబెటిస్ దశలోనే గుర్తిస్తే జీవనశైలిలో మార్పులతో పూర్తిగా నియంత్రించవచ్చు. అదనంగా రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా పర్యవేక్షించడం అవసరం. ఐదవది రోజువారీ అలవాట్లను మెరుగుపరచాలి. రోజుకు 7-9 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. నిద్రలేమి ఇన్సులిన్, ఆకలి నియంత్రణ హార్మోన్లపై ప్రభావం చూపుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ముఖ్యం, ఎందుకంటే దీర్ఘకాలిక స్ట్రెస్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. యోగా, ధ్యానం, శ్వాసాభ్యాసాలు ఉపయుక్తంగా ఉంటాయి. అలాగే ధూమపానం మానేయడం చాలా అవసరం, ఎందుకంటే ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది.

## ఆరోగ్యకరమైన జీవనశైలితో..

జన్యుపరమైన కారణాలు ఉన్నప్పటికీ అధిక బరువు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి, వయస్సు, Poly cystic Ovary Syndrome, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యం వంటి అంశాలు కూడా టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. కుటుంబ చరిత్ర ఉన్నవారు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా టైప్-2 డయాబెటిస్‌ను నియంత్రించవచ్చు లేదా దాని ప్రారంభాన్ని ఆలస్యం చేయవచ్చు. చిన్న చిన్న మార్పులు దీర్ఘకాలికంగా పెద్ద ఫలితాలను ఇస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# రోజూ టీ లేదా కాఫీ తాగితే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..



రోజువారీ జీవితంలో చాలా మందికి కాఫీ అంటే ఎనర్జీకి ప్రధాన ఆధారం. ఉదయం ఒక కప్పు కాఫీ లేకుండా రోజు ప్రారంభించలేని వారు కూడా ఉన్నారు. ఇప్పటికే కాఫీకి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిన విషయమే. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనాన్ని మాస్ జనరల్ బ్రిఘామ్, హార్వర్డ్ టీ.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, బ్రాడ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంఐటీ అండ్ హార్వర్డ్ పరిశోధకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఫలితాలను జామా జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు నర్సెస్ హెల్త్ స్టడీ, హెల్త్ ప్రొఫెషనల్స్ ఫాలో-అప్ స్టడీ నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ పరిశోధనలో మొత్తం 1,31,821 మంది పాల్గొన్నారు. వీరిని గరిష్టంగా 43 సంవత్సరాల పాటు పరిశీలించగా, సగటున 36.8 సంవత్సరాల ఫాలో-అప్ కొనసాగింది. ఈ కాలంలో 11,033 మందికి డిమెన్షియా వృద్ధి చెందినట్లు గుర్తించారు.

## 18 శాతం వరకు తగ్గిన డిమెన్షియా ప్రమాదం..

కాఫీ, టీ, డికాఫ్ కాఫీ వినియోగాన్ని ఆహార ప్రశ్నావళుల ద్వారా అంచనా వేసి, వయసు, వ్యాయామం, ధూమపానం, జన్యుపరమైన అంశాలు వంటి ఇతర ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అధ్యయనం ప్రధానంగా వెల్లడించిన విషయం ఏమిటంటే, కాఫీని ఎక్కువగా తీసుకునేవారిలో డిమెన్షియా ప్రమాదం సుమారు 18 శాతం వరకు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. అలాగే వీరిలో జ్ఞాపకశక్తి తగ్గుదల (కాగ్నిటివ్ డిక్లైన్) తక్కువగా ఉండటంతో పాటు, మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు గుర్తించారు. టీ తాగే వారిలో కూడా ఇలాంటి ప్రయోజనాలే కనిపించాయి. అయితే డికాఫ్ కాఫీకి ఈ ప్రయోజనాలు కనిపించలేదు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, కాఫీ, టీ లోని కెఫీన్ ఈ రక్షణాత్మక ప్రభావానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. అయితే దీనిపై మరింత పరిశోధన అవసరమని వారు స్పష్టం చేశారు. అలాగే జన్యుపరమైన ప్రమాదం ఎక్కువగా ఉన్నవారిలో కూడా ఈ ప్రయోజనాలు సమానంగా కనిపించాయి. రోజుకు 2-3 కప్పుల కాఫీ లేదా 1-2 కప్పుల టీ తీసుకోవడం ఉత్తమ మోతాదుగా ఈ అధ్యయనం సూచిస్తోంది. దీనికంటే ఎక్కువ తీసుకున్నా పెద్దగా హానికరం కాలేదని కూడా పరిశోధకులు పేర్కొన్నారు.

## డిమెన్షియా కేసులు పెరిగే అవకాశం..


భారతీయుల దృష్టిలో చూస్తే టీ (చాయ్) చాలా మందికి రోజువారీ అలవాటు. ఇది కేవలం పానీయం మాత్రమే కాకుండా సంస్కృతిలో భాగం. 2050 నాటికి డిమెన్షియా కేసులు గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనాలు చెబుతున్నాయి. నగర జీవనశైలిలో ఒత్తిడి, కాలుష్యం, కూర్చునే పనులు ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం ఒక చిన్న ఉపయోగకరమైన మార్గంగా మారే అవకాశాలు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే దీనితో పాటు వ్యాయామం, సరైన నిద్ర, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే ఆహారం, ఉదాహరణకు పసుపు, ఆకుకూరలు వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం కూడా చాలా అవసరం. కాఫీ లేదా టీ ఒక్కటే పరిష్కారం కాదు కానీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకునే పజిల్‌లో ఒక ముఖ్యమైన భాగంగా ఉపయోగపడే అవకాశాలు ఉంటాయని సైంటిస్టులు సూచిస్తున్నారు

# రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. నిద్రకు ముందు పొట్టకు సరైన విశ్రాంతి ఇచ్చినప్పుడు, శరీరం జీర్ణక్రియపై కాకుండా రిపేర్ (పునరుద్ధరణ) పనులపై దృష్టి పెడుతుంది. దీని వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) రిథమ్ నుంచి నిద్ర ప్యాటర్న్ వరకు అనేక మార్పులు జరుగుతాయి. రాత్రిపూట త్వరగా తినడం వల్ల శరీరంలో జరిగే మార్పుల గురించి వైద్యులు వివరిస్తున్నారు. మొదటగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పని చేస్తూనే ఉంటుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, రాత్రి భోజనం ఆలస్యంగా చేయడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది, ఆమ్లత్వం (ఆసిడిటీ) పెరుగుతుంది.

## సులభంగా బరువు తగ్గవచ్చు..

అయితే త్వరగాఆ భోజనం చేస్తే గట్ ఒక నియమిత రిథమ్‌కి అలవాటు పడుతుంది. దీంతో ఉబ్బరం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే నిద్ర నాణ్యత సహజంగా మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యాక్టివ్‌గా పనిచేయాల్సి వస్తుంది. హార్ట్ రేట్, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. దీంతో నిద్రపోవడం కష్టమవుతుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్ ప్రకారం, నిద్రకు ముందు భోజనానికి కనీసం 2-3 గంటలు వ్యవధి ఉండాలి. దీని వల్ల



రాత్రి మధ్యలో లేవడం తగ్గుతుంది. మూడు నెలల్లో ఇది సహజ నిద్ర చక్రాన్ని బలోపేతం చేస్తుంది.అదే విధంగా ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి.

రాత్రి ఆలస్యంగా తినడం వల్ల గ్రెలిన్, లెప్టిన్ అనే ఆకలి నియంత్రణ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల మరుసటి రోజు ఎక్కువ ఆకలి వేస్తుంది. అయితే రాత్రిపూట త్వరగా తింటే హార్మోన్లు మళ్లీ సహజ స్థితికి వస్తాయి, అనవసరంగా తినాలనిపించడం తగ్గుతుంది. అంతేకాకుండా బరువు, మెటబాలిజం మెరుగవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అదనపు కాలరీలు శరీరంలో చేరుతాయి.

## డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి, శరీరం నిల్వ ఉన్న ఎనర్జీని సరిగ్గా వినియోగించుకోవడం మొదలుపెడుతుంది. కొందరికి ప్రత్యేకంగా డైట్ చేయకపోయినా క్రమంగా బరువు తగ్గడం కనిపిస్తుంది. అలాగే గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తింటే గట్‌లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. రాత్రి విరామం ఇవ్వడం వల్ల ఈ బ్యాక్టీరియా పునరుద్ధరణకు సమయం దొరుకుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గడం, ఇమ్యూనిటీ బలపడడం జరుగుతుంది. మల విసర్జన క్రమబద్ధంగా మారుతుంది. వీటితో పాటు ఆసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గుండెల్లో మంట (ఆసిడ్ రిఫ్లక్స్) ఎక్కువగా ఉంటుంది. అయితే త్వరగా భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గి ఈ సమస్యలు క్రమంగా తగ్గుతాయి. అయితే రాత్రి భోజనం త్వరగా చేయడం వల్ల లాభాలు చాలా త్వరగా ప్రారంభమై క్రమంగా పెరుగుతాయి. చిన్న అలవాటు మార్పు కూడా శరీర ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలదని నిపుణులు తెలియజేస్తున్నారు

# అభిషేక్ విధ్వంసం.. సెంచరీతో ఉప్పల్‌లో ఉప్పెన!


ఐపీఎల్‌లో అభిషేక్ మళ్లీ విధ్వంసం సృష్టించాడు. తనకే సాధ్యమైన రీతిలో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడిన అతను సెంచరీతో ఉప్పల్ మైదానంలో ఉప్పెన సృష్టించాడు. బౌండరీలతోనే సరిగ్గా 100 పరుగులు రాబట్టిన అభిషేక్‌కు క్లాసెన్, ఇషాన్ కిషన్, హెడ్ కూడా అండగా నిలవడంతో హైదరాబాద్ భారీ స్కోరుతో ప్రత్యర్థికి సవాల్ విసిరింది. అయితే ఢిల్లీ బ్యాటింగ్ ఏమాత్రం రైజర్స్‌కు సరితూగలేకపోయింది. ఏ దశలోనూ కావాల్సిన దూకుడును ప్రదర్శించని క్యాపిటల్స్ లక్ష్యానికి చాలా దూరంలో నిలిచిపోయింది. సమష్టి బౌలింగ్‌తో రైజర్స్ ఢిల్లీని పడగొట్టి వరుసగా మూడో విజయాన్ని అందుకుంది.

హైదరాబాద్: సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో దాదాపు ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో రైజర్స్ 47 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అభిషేక్ శర్మ (68 బంతుల్లో 135 నాటౌట్; 10 ఫోర్లు, 10 సిక్స్‌లు) ఐపీఎల్‌లో తన రెండో సెంచరీతో చెలరేగగా... హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), ట్రవిస్ హెడ్ (26 బంతుల్లో 37; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. అనంతరం ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు సాధించింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా... సమీర్ రిజ్వీ (28 బంతుల్లో 41; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (23 బంతుల్లో 37; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. సన్‌రైజర్స్ బౌలర్ ఇషాన్ మలింగకు 4 వికెట్లు దక్కాయి.

## భారీ భాగస్వామ్యాలు...

తొలి నాలుగు ఓవర్లలో 6 ఫోర్లతో 36 పరుగులు రాబట్టిన రైజర్స్ ఇన్నింగ్స్ నితీశ్ రాణా వేసిన ఐదో ఓవర్‌తో ఊపందుకుంది. ఈ ఓవర్లో అభిషేక్, హెడ్ కలిసి 3 సిక్స్‌లు బాదడంతో 20 పరుగులు వచ్చాయి. పవర్‌ప్లేలో టీమ్ 67 పరుగులు సాధించింది. అనంతరం 25 బంతుల్లో అభిక్ అర్ధసెంచరీ పూర్తి కాగా, అక్షర్ ఓవర్లో భారీ షాట్‌కు ప్రయత్నించి హెడ్ వెనుదిరిగాడు. అయితే మరోవైపు అభిషేక్ దూకుడు కొనసాగగా, ఇషాన్ కిషన్ (13 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్) కూడా తన ధాటిని ప్రదర్శించాడు. వీరిద్దరు కలిసి కుల్దీప్ ఓవర్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 22 పరుగులు రాబట్టారు. 86 పరుగుల వద్ద




డీప్ బ్యాక్‌వర్డ్‌లెగ్‌లో రాణా క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన అభిషేక్ శర్మ... రాణా ఓవర్లో వరుసగా 6, 6, 4 బాదాడు. ఈ క్రమంలో 47 బంతుల్లో అతని సెంచరీ పూర్తయింది. అయితే అదే ఓవర్లో దురదృష్టవశాత్తూ రిటర్న్‌లో బౌలర్ చేతికి తగిలిన బంతి నాన్‌స్ట్రయికింగ్ స్టంప్స్‌ను పడగొట్టడంతో కిషన్ రనౌటయ్యాడు. అయితే చివరి ఐదు ఓవర్లలో అభిషేక్ ను ఆపడంలో ఢిల్లీ సఫలం అయింది. ఈ 30 బంతుల్లో 17 బంతులు ఆడిన అభిషేక్ 2 ఫోర్లతో 20 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మరోవైపు ఉన్న క్లాసెన్ మాత్రం తనదైన శైలిలో చెలరేగడంతో భారీ స్కోరు సాధ్యమైంది. ఎన్‌గిడి ఓవర్లో రెండు వరుస సిక్స్‌లు కొట్టిన అతను... ముకేశ్ వేసిన చివరి ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ కొట్టాడు.

## మిల్లర్ విఫలం...

ఈ మ్యాచ్‌తోనే ఐపీఎల్‌లో అడుగు పెట్టిన పేసర్ మదుషంక చక్కటి బౌలింగ్ ప్రదర్శన కనబర్చాడు. తన 3 ఓవర్ల తొలి స్పెల్‌లో 24 పరుగులే ఇచ్?చన అతను నిసాంక (8) వికెట్ తీశాడు. మరోవైపు నితీశ్ రెడ్డి వేసిన రెండు ఓవర్లలో రాణా, రాహుల్ కలిసి 2 సిక్స్‌లు, 3 ఫోర్లతో 29 పరుగులు రాబట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 59 పరుగులకు చేరింది. శివాంగ్ ఓవర్లో వరుసగా 6, 6, 4 కొట్టిన రాణా 27 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే రాహుల్‌ను సాకిబ్ వెనక్కి పంపించగా, తర్వాతి ఓవర్లో మలింగ వరుస బంతుల్లో రాణా, మిల్లర్ (0)లను అవుట్ చేయడంతో రైజర్స్ పైచేయి సాధించింది. ఆ తర్వాత రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్ (16 బంతుల్లో 27; 3 ఫోర్లు, 1 సిక్స్) కలిసి పోరాడినా లాభం లేకపోయింది. 26 బంతుల్లో 77 పరుగులు చేయాల్సిన దశలో స్టబ్స్ అవుట్ కావడంతో ఢిల్లీ గెలుపు దారులు మూసుకుపోయాయి.

## స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (నాటౌట్) 135; హెడ్ (సి) రిజ్వీ (బి) అక్షర్ 37; ఇషాన్ కిషన్ (రనౌట్) 25; క్లాసెన్ (నాటౌట్) 37; ఎక్స్‌ట్రాలు 8; మొత్తం (20 ఓవర్లలో 2 వికెట్లకు) 242. వికెట్ల పతనం: 1-97, 2-176.

బౌలింగ్: ముకేశ్ కుమార్ 4-0-53-0, నితీశ్ రాణా 4-0-55-0, ఎన్‌గిడి 4-0-41-0, అక్షర్ పటేల్ 2-0-23-1, కుల్దీప్ 2-0-30-0, నటరాజన్ 4-0-40-0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: నిసాంక (సి) (సబ్) లివింగ్‌స్టోన్ (బి) మదుషంక 8; రాహుల్ (సి) అభిషేక్ (బి) సాకిబ్ 37; నితీశ్ రాణా (సి) అభిషేక్ (బి) మలింగ 57; రిజ్వీ (సి) మదుషంక (బి) దూబే 41; మిల్లర్ (బి) మలింగ 0; స్టబ్స్ (సి) సాకిబ్ (బి) మలింగ 27; అశుతోష్ (సి) అనికేత్ (బి) మలింగ 14; అక్షర్ (సి) నితీశ్ (బి) దూబే 2; కుల్దీప్ (నాటౌట్) 1; ఎన్‌గిడి (సి) మదుషంక (బి) దూబే 0; ఎక్స్‌ట్రాలు 8; మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 195. వికెట్ల పతనం: 1-21, 2-107, 3-107, 4-107, 5-166, 6-186, 7-192, 8-195, 9-195. బౌలింగ్: మదుషంక 4-0-36-1, నితీశ్ రెడ్డి 4-0-57-0, ఇషాన్ మలింగ 4-0-32-4, సాకిబ్ 4-0-29-1, శివాంగ్ 2-0-28-0, హర్‌ఈ?ష దూబే 2-0-12-3.

# ఆ పంజాబ్ ఆటగాడు వైభవ్ కంటే సమర్థుడు.. అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు







భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇద్దరు యువ క్రికెటర్లను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ?రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ?కంటే పంజాబ్ యువ కెరటం? ప్రియాంశ్ ఆర్య చాలా సమర్థుడని అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. ప్రియాంశ్‌ను ప్రత్యేకంగా ప్రశంసించాడు. వైభవ్, అయుశ్ మాత్రే వంటి యువ ఆటగాళ్లతో పోలిస్తే ప్రియాంశ్ ఓ మెట్టు ముందున్నాడని అన్నాడు. ఎవరినీ తక్కువ చేయడం? లేదని చెబుతూనే.. ప్రియాంశ్ వద్ద ఉన్న షాట్‌ల వైవిధ్యం, పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడగల సామర్థ్యం ఉందని కితాబునిచ్చాడు. ఈ లక్షణాలు ప్రియాంశ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని తెలిపాడు. కాగా, అశ్విన్ పొగడ్తలకు అనుగుణంగానే ప్రియాంశ్ ఈ ఐపీఎల్ సీజన్‌లో చెలరేగి ఆడుతున్నాడు. 5 మ్యాచ్‌ల్లో 248.24 స్ట్రయిక్‌రేట్‌తో 211 పరుగులు చేసి లీడింగ్ రన్‌స్కోరర్ల జాబితాలో ముందువరుసలో ఉన్నాడు. ఈ సీజన్‌లో పంజాబ్ సాధిస్తున్న వరుస విజయాల్లో ప్రియాంశ్‌ది ప్రధానపాత్ర. తాజాగా లక్నో 37 బంతుల్లో 93 పరుగులు చేసిన ఇన్నింగ్స్ అతని కెరీర్ మొత్తంలో హైలైట్‌గా నిలిచింది. ఇలాంటి ప్రదర్శనలే అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లను ఆకట్టుకున్నాయి. వైభవ్ విషయానికొస్తే.. ఈ బుడ్డోడు కూడా తక్కువేమీ తినలేదు. ఈ సీజన్‌లో దాదాపు ప్రతి మ్యాచ్‌లో రెచ్చిపోయాడు. సీఎస్కే, ఆర్సీబీపై చేసిన మెరుపు హాఫ్ సెంచరీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఆర్సీబీపై ఆడిన ఇన్నింగ్స్ (26 బంతుల్లో 78 పరుగులు) అతని టాలెంట్‌ను ప్రపంచానికి మరోసారి రుచి చూపించింది. అయితే ఇటీవల మ్యాచ్‌లలో అతని జట్టు విజయం సాధించకపోవడం కొంత నిరాశ కలిగించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడిన వైభవ్.. 236.54 స్ట్రయిక్‌రేట్‌తో 246 పరుగులు చేసి టాప్-5 లీడింగ్ స్కోరర్ల జాబితాలో ఉన్నాడు. మాత్రే విషయానికొస్తే.. ఇతగాడు కూడా ఈ సీజన్‌లో మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే దురదృష్టవశాత్తు గాయం కారణంగా సీజన్ మొత్తానికే దూరమయ్యాడు. ఆయుశ్ ఈ సీజన్‌లో ఆడిన 6 మ్యాచ్‌ల్లో 201 పరుగులు చేసి సీఎస్కే తరఫున నిలకడ ప్రదర్శనలు చేసిన ఆటగాడిగా నిలిచాడు. మొత్తంగా అశ్విన్ వ్యాఖ్యలు ఎవరిని తగ్గించడానికి చేసినవిగా కనిపించలేదు. ప్రతిభను గుర్తించడంలో భాగంగా చేసినవిగా స్పష్టమయ్యాయి. ప్రియాంశ్‌తో పోలిస్తే వైభవ్‌కు అధిక హైప్ దక్కింది. టాలెంట్ విషయం పక్కన పెడితే, ఏజ్ అతనికి అడ్వాంటేజ్‌గా మారింది. 14-15 ఏళ్ల వయసులో వైభవ్ రెచ్చిపోతున్న విధానం అందరిని ఆకట్టుకుంటుంది. అతడు షాట్లు ఆడే స్టైల్ చూడముచ్చటగా ఉంటుంది. ప్రియాంశ్ సైతం ఇలాగే ఆడుతున్నా, వయసులో వైభవ్ కంటే కాస్త పెద్ద వాడు (24) కావడం, అతనికి ఆశించిన గుర్తింపు దక్కనివ్వలేదు.




NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .